epaper.samayamdaily.net
APTEL/26/A3949
# సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక
S TV SAMAYAM

సమయం
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ, విశేష ప్రజాదారణ పొందుతున్న 'సమయం న్యూస్' తెలుగు దినపత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను. ఆసక్తి, అనుభవం కలిగిన వారు సంప్రదించండి.
7036644111, 9490140565

సంపుటి: 1 | సంచిక: 27 | ఎడిటర్ : అలీ ముర్తుజా | ఆదివారం 19 జూలై 2026 | ప్రచురణ : విజయవాడ | పేజీలు: 8 | వెల:రూ.5 |

## ఆస్పత్రికి వాంగ్‌చుక్

- హైకోర్టు ఆదేశాలతో పోలీసుల నిర్ణయం
- 21 రోజుల దీక్షతో క్షీణించిన ఆరోగ్యం
- సఫ్దర్ జంగ్ ఆస్పత్రికి తరలించి చికిత్స
- దీప్కే నిరవధిక దీక్ష ప్రారంభం

4





3

## అమరావతికి ముఖద్వారంగా విజయవాడ విమానాశ్రయం

రూ.77 కోట్లతో నిర్మించిన కొత్త ఏటీసీ సేవల భవనం ప్రారంభం

కొత్త టెర్మినల్ నిర్మాణ పనులను పరిశీలించిన కేంద్ర మంత్రి

## జగన్ 2.0 యాప్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- పార్టీకి ప్రజలే బలం.. ప్రజలకు వెన్నుదన్నుగా జగన్ 2.0 యాప్
- ప్రతి నాయకుడు, కార్యకర్త తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలి
- మాజీ మంత్రి, నగరి వైఎస్సార్సీపీ సమన్వయకర్త ఆర్.కే. రోజా

2





## కూతురుపై తండ్రి లైంగిక దాడి

గాజువాకలో దారుణం

3

## ఏపీలో కొత్త వేరియంట్!

కోవిడ్ కేసుల్లో ఒమిక్రాన్ ఆర్‌ఎఫ్.5 గుర్తింపు

.. వివరాలు 5లో


# గుంటూరులో అమానవీయ ఘటన

- మహిళను వివస్త్రను చేసి కొట్టిన టీడీపీ నేత
- నీళ్ల పంచాయితీతో దాడికి తెగించిన దుర్మార్గులు
- టీడీపీ నేతను సస్పెండ్ చేసినట్లు ప్రకటించిన ఎమ్మెల్యే
- 9మందిపై కేసు న మోదు చేసిన స్థానిక పోలీసులు

గుంటూరు నగరంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బరితెగించారు. సభ్య సమాజం సిగ్గుపడేలా ఓ మహిళను వివస్త్రను చేసి చితక బాదారు. ఏకంగా 10 నిమిషాల పాటు అలానే నడిరోడ్డుపై ఉంచి మూత్రం పోసేలా దాడి చేశారు. ఈ అనాగరిక ఘటన గుంటూరు నగరంలోని కృష్ణబాబు కాలనీలో బుధవారం చోటు చేసుకోగా, శుక్రవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. నడిరోడ్డుపై ఓ మహిళను వివస్త్ర చేసిన అమానవీయ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

2





## గుంటూరు ఘటనపై చంద్రబాబు ఆగ్రహం

కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఆదేశం

పార్టీ వారైనా క్షమించేది లేదని వెల్లడి

ఘటనపై కఠిన చర్యలు తప్పవన్న లోకేశ్



## పరిశ్రమలతో సీఎస్‌ఆర్ నిధుల వెల్లువ

- గ్రామాల అభివృద్ధికి కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు దోహదం
- బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత
- రూ.6 కోట్లతో రొద్దంలో ప్రాథమిక ఆసుపత్రి నిర్మాణానికి భూమిపూజ
- కియా పరిశ్రమను వెళ్లగొట్టేందుకు జగన్ కుట్ర పన్నారని విమర్శ

3

# జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రకటన

ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా 'కమిటీ కుర్రోళ్లు' ఎంపిక

విజువల్ వండర్ 'కల్కి 2898 ఏడీ'కి రెండు కేటగిరీల్లో అవార్డులు



72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో తెలుగు చిత్రాలు అదరగొట్టాయి. 2024 సంవత్సరానికి గానూ వివిధ కేటగిరీల్లో పలు తెలుగు చిత్రాలకు అవార్డులు దక్కాయి. ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా 'కమిటీ కుర్రోళ్ళు' ఎంపికైంది. అంతేకాదు, ఉత్తమ మేకప్ విభాగంలోనూ అవార్డు వరించింది. కొత్త నటులతో దర్శకుడు యదువంశీ రూపొందించి ఈ చిత్రానికి మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాతగా వ్యవహరించడం విశేషం. బాక్సాఫీస్‌తో పాటు ఓటీటీలోనూ అదరగొట్టిన ఈ మూవీ ఇప్పుడు ఏకంగా రెండు జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో జాతీయ సమైక్యత, మతసామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతికి ఉద్దేశించిన చిత్రంగా వివిధ విభాగాల్లో మెరిసింది.

8



# భారత అంతరిక్ష రంగంలో కొత్త అధ్యాయం

'విక్రమ్-1' తొలి ప్రయోగం విజయవంతం

- దేశ తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్‌తో చరిత్ర సృష్టించిన స్కైరూట్
- 35 నిమిషాల ఆలస్యానంతరం నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్
- 450 కిలోమీటర్ల కక్ష్యలో ఆరు పేలోడ్ల విజయవంత ప్రవేశం
- స్కైరూట్ బృందానికి ప్రధాని మోదీ సహా పలువురి అభినందనలు

4

భారత అంతరిక్ష రంగంలో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. హైదరాబాద్‌కు చెందిన ప్రైవేటు అంతరిక్ష సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ రూపొందించిన 'విక్రమ్-1' రాకెట్ తొలి ప్రయోగంలోనే విజయవంతమైంది. శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి శనివారం మధ్యాహ్నం 12.05 గంటలకు నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్, ఆరు పేలోడ్లను సుమారు 450 కిలోమీటర్ల ఎత్తులోని భూ దిగువ కక్ష్యలో విజయవంతంగా ప్రవేశపెట్టింది. దీంతో ప్రైవేటు సంస్థ అభివృద్ధి చేసిన రాకెట్ ద్వారా ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపిన దేశాల సరసన భారత్ నిలిచింది.

*- శ్రీహరికోట, జూలై 18*





## గోదావరిలో విషాదం

### చేపల వేటకు వెళ్లి ఐదుగురు మృతి

- పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగూడెం వద్ద దుర్ఘటన
- గాలింపు అనంతరం ఐదుగురి మృతదేహాల స్వాధీనం
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంతాపం

2



# కాలుష్య రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

మీ ఊరిని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత మీదే

ప్రజా ప్రభుత్వానికి పేదల పక్షాన ఆలోచించే మనసు ఉంది

2024లో రాజకీయ చెత్తను ప్రజలే శుభ్రం చేశారు

బూతులు తిట్టిన వారి నోళ్లను ఓట్లతో కడిగారు

భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో అసభ్య పోస్టులు సహించేది లేదు

గుడివాడ స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

రూ.15,274 కోట్లతో పట్టణాభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం

2

# గుంటూరులో అమానవీయ ఘటన

**మహిళను వివస్త్రను చేసి కొట్టిన టిడిపి నేత**

**నీళ్ల పంచాయితీతో దాడికి తెగించిన దుర్మార్గులు**

**టిడిపి నేతను సస్పెండ్ చేసినట్లు ప్రకటించిన ఎమ్మెల్యే**

**9మందిపై కేసు న మోదు చేసిన స్థానిక పోలీసులు**


**గుంటూరు, జూలై 18 (సమయం న్యూస్):** గుంటూరు నగరంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బరితెగించారు. సభ్య సమాజం సిగ్గుపడేలా ఓ మహిళను వివస్త్రను చేసి చితక బాదారు. ఏకంగా 10 నిమిషాల పాటు అలానే నడిరోడ్డుపై ఉంచి మూత్రం పోసేలా దాడి చేశారు. ఈ అనాగరిక ఘటన గుంటూరు నగరంలోని కృష్ణబాబు కాలనీలో బుధవారం చోటు చేసుకోగా, శుక్రవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. నడిరోడ్డుపై ఓ మహిళను వివస్త్ర చేసిన అమానవీయ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహిళను వివస్త్రను చేసి విపరీతంగా కొట్టడం కలకలం రేపింది. ఈ క్రమంలో ఆమె ఇంటి పైప్‌లైన్‌కు ఉన్న మోటారును తొలగించాలని ఆ ప్రాంత టీడీపీ నేత మ్లలెల వెంకట రమణ మూర్తి ఇటీవల నగర పాలక సంస్థలో ఫిర్యాదు చేశాడు. దీంతో ఆమె.. మ్లలెల మూర్తిని కలిసి.. సీసీ రోడ్డు నిర్మించినప్పటికీ పైప్‌లైన్‌కు మోటారు వల్ల ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పింది. ఈ సందర్భంగా దానిని తొలగించాల్సిందేనని మూర్తి హుకుం జారీ చేశాడు. దీంతో బుధవారం సాయంత్రం వారిద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మూర్తి బెదిరించడంతో బుధవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి ఆమె.. నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లింది. అయితే పోలీసులు బందోబస్తుకు వెళ్తున్నామని చెప్పడంతో తిరిగి ఇంటికి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న మూర్తి, ఆయనకు చెల్లి వరుస అయ్యే ట్రాన్స్ జెండర్ మాధవితో పాటు కుటుంబ సభ్యులు మూకుమ్మడిగా ఆమెపై దాడికి దిగారు. ఆమెను కింద పడేసి కాళ్లతో కొట్టుకుంటూ అడ్డు వచ్చిన ఆమె కుటుంబ సభ్యులపై దాడికి దిగారు. అక్కడితో వదలవికుండా నడి రోడ్డుపై ఆమెను వివస్త్రను చేసి మరి తీవ్రంగా దాడి చేశారు. నోటివికొచ్చినట్లు బూతులు తిడుతూ నడిరోడ్డుపై 10 నిమిషాల పాటు కూర్చోబెట్టి.. మూత్రం పోసుకువినేలా దాడి చేశారు. ఆమె వెంటపడి దుస్తులు చించేసి పూర్తిగా వివస్త్రను చేశారు. వదిలిపెట్టాలని బాధితురాలు ఎంతగా వేడుకున్నా కనికరించలేదు. నడిరోడ్డుపై మళ్లీ దౌర్జన్యానికి దిగగా.. స్థానిక మహిళలు అడ్డుకుని బాధితురాలికి దుస్తులు అందించారు. స్థానికులు గుమికూవిడడంతో వారు వెళ్లిపోయారు. అనంతరం స్థానికుల సహోవియంతో బాధితురాలు నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేసింది. పోలీసులు మూర్తితో పాటు మరో ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. బాధితురాలు ఈ నెల 16న ఫిర్యాదు చేయడంతో మూర్తి, అతని సోదరితో కలిపి 9 మందిపై కేసు నమోదు చేశామని నగరంపాలెం సీఐ సత్యనారాయణ తెలిపారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మహిళల గౌరవం, భద్రతకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలనైనా సహించబోమని పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి శుక్రవారం రాత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 21వ డివిజన్ కార్యదర్శి వెంకటరమణమూర్తిని పార్టీ నుంచి సస్పెండ్ చేశామన్నారు. బాధితురాలితో రాజీ చేసేందుకు టీడీపీ పెద్దలు రంగంలోకి దిగినట్లు తెలిసింది. ఈ వ్యవహారం వైఎస్సార్‌సీపీ నేతల దృష్టికి వెళ్లకముందే సద్దుమణిగేలా చూడాలని పశ్చిమ టీడీపీ ఎమ్మెల్యే గల్లా మాధవి కొందరు నేతలను పురవిమావియించినట్లు సమాచారం. బాధితువిలకు నచ్చవిజెప్పి.. లేదా బెదిరించి రాజీ కుదిర్చేలా చూడటానికి కొందరు నేతలు మధ్యవర్తిత్వం నెరపవిడం నగరంలో చర్చనీవియాంవిశమైంది. నిందితులపై చర్యలు తీసుకోకుండా ఎందుకు తాత్సారం చేస్తున్నారని స్థానికులు నిలదీస్తున్నారు. హోం మంత్రి, మహిళా కమిషన్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## గుంటూరు ఘటనపై చంద్రబాబు ఆగ్రహం

**కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఆదేశం**

**పార్టీ వారైనా క్షమించేది లేదని వెల్లడి**

**ఘటనపై కఠిన చర్యలు తప్పవన్న లోకేశ్**



**అమరావతి, జూలై 18 (సమయం న్యూస్):** గుంటూరు ఘటనను సీరియస్‌గా తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తుందని స్పష్టం చేశారు. సమాజంలో ఏ ఒక్క మహిళకు అవమానం జరిగినా.. అది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. సమాజంలో ఇలాంటి వాటికి తావులేదని తెలిపారు. ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, దోషులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఈ దారుణానికి సంబంధించి ఇప్పటికే క్రిమినల్ కేసు నమోదైందని, నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. ఈ ఉదంతంలో ప్రమేయం ఉన్న సదరు పార్టీ కార్యకర్తను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నామన్నారు. రాజకీయ అండదండలు ఉన్నా సరే.. చట్టం వదిలిపెట్టదని సీఎం స్పష్టంచేశారు. తప్పు చేసిన వారి విషయంలో ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. చట్టం ఎవరికీ లొంగదు, పక్షపాతం చూపదన్నారు. రాజకీయ పలుకుబడి లేదా పార్టీతో అనుబంధం ఉందనే కారణంతో ఏ ఒక్కరికీ రక్షణ లభించదని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి మహిళకు తమ గౌరవానికి, భద్రతకు ఎల్లప్పుడూ రక్షణ ఉంటుందనే నమ్మకాన్ని కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. ఈ ఘటనలో నిందితుడిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ కేసులో ప్రమేయం ఉన్న పార్టీ కార్యకర్తపై సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలిపారు. భయం, పక్షపాతం లేకుండా చట్టాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఏపీ మహిళల గౌరవం, భద్రతకు తాము కట్టుబడి ఉంటామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గుంటూరు ఘటనపై ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు. రాజకీయ పలుకుబడి ఎవరినీ కాపాడదని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో వెంటనే కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిందితుడిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ పోస్టు పెట్టారు. నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఈ ఘటనలో ప్రమేయం ఉన్న నాయకుడిపై సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలిపారు. పార్టీ పదవులన్నింటి నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించారు. మహిళలను అవమానిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలకు తమ ప్రభుత్వం జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తుందని స్పష్టం చేశారు. మహిళలను అవమానించిన వారికి చట్టప్రకారం కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎవరైనా సరే చట్టం ముందు సమానమేనని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# కాలుష్య రహిత రాష్ట్రంగా ఏపీ

- మీ ఊరిని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత మీదే
- ప్రజా ప్రభుత్వానికి పేదల పక్షాన ఆలోచించే మనసు ఉంది
- 2024లో రాజకీయ చెత్తను ప్రజలే శుభ్రం చేశారు
- బూతులు తిట్టిన వారి నోళ్లను ఓట్లతో కడిగారు
- భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో అసభ్య పోస్టులు సహించేది లేదు
- గుడివాడ స్వచ్ఛాంధ్ర-- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రూ.15,274 కోట్లతో పట్టణాభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం



**గుడివాడ, జూలై 18 (సమయం న్యూస్):** స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రతో పరిశుభ్రమైన, సంపన్నమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయుడు అన్నారు. ఇంటి నుంచే చెత్త రాకుండా నెట్ జీరో విధానాన్ని అలవాటు చేసుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. కార్బన్ న్యూట్రల్ జీవన విధానం అవలంబించాలని, ఇంటిపై పడే వర్షపు నీటిని భూగర్భజలాలుగా మార్చుకునే చర్యలు తీసుకోవాలని సూచించారు. కృష్ణాజిల్లా గుడివాడలో నిర్వహించిన 18వ స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. రాష్ట్రంలోని 120 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో రూ.15,274 కోట్ల విలువైన ప్రజారోగ్య, మున్సిపల్ ఇంజినీరింగ్ పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ప్రజా వేదిక సమీపంలో ఆన్‌లైన్ వర్క్స్ మానిటరింగ్ సిస్టమ్‌ను పరిశీలించారు. మెప్మా మహిళా సంఘాలు తయారు చేసి ప్రదర్శించిన ఉత్పత్తులను తిలకించారు. నెల్లూరు, కొండపల్లి, బేతంచర్ల, కమలాపురం, బద్వేల్, ఏలేశ్వరం, నర్సీపట్నం, పెద్దాపురంలో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు ప్రారంభించారు. ఉయ్యూరు, కుప్పం, నిడదవోలు, బాపిరాజు, మదనపల్లి, విజయనగరం, మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్, గ్రేటర్ విశాఖ, నెల్లూరు కార్పొరేషన్లకు ఆపరేషన్ క్లీన్ స్వీప్ అవార్డులు అందించిన సీఎం...ఆపరేషన్ క్లీన్ స్వీప్‌పై కాఫీ టేబుల్ బుక్‌ను ఆవిష్కరించారు.

### స్వచ్ఛ రాజకీయ లక్ష్యంతో ఎన్టీఆర్ పార్టీ స్థాపన

రాష్ట్రంలో ప్రతి మూడో శనివారం స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నానని, ఈసారి 18వ కార్యక్రమాన్ని గుడివాడలో నిర్వహిస్తున్నామని తెలిపారు. గుడివాడ దివంగత ఎన్టీఆర్ తొలిసారి ప్రజాక్షేత్రంలో నిలబడిన ప్రాంతమని గుర్తు చేశారు. స్వచ్ఛమైన రాజకీయాలు, స్వచ్ఛమైన ప్రజాప్రతినిధులు, స్వాభిమానం అనే లక్ష్యాలతో ఎన్టీఆర్ పార్టీని స్థాపించారని చెప్పారు. గతంలో స్వార్థ రాజకీయాలే ఉన్న పరిస్థితిని మార్చి అభివృద్ధి, సంక్షేమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, ఉపాధి, ఉద్యోగాల కల్పన, సంపద సృష్టే లక్ష్యంగా పాలన అందిస్తోందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా శాంతిభద్రతలు, సంక్షేమం, ఆదాయ వృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పారు.

### పరిశుభ్రమంటే ప్రజారోగ్యం మెరుగుపడటం

'పరిశుభ్రత అంటే కేవలం రోడ్లు ఊడ్చడం మాత్రమే కాదని, పర్యావరణం, ప్రజారోగ్యం మెరుగు పడటమే అసలు లక్ష్యం. గత పాలనలో చెత్తతో నిండిపోయిన ప్రాంతాలను ఇప్పుడు పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్నాం. ప్రతి ఒక్కరూ తమ జన్మస్థలాన్ని చెత్త రహితంగా ఉంచే బాధ్యత తీసుకోవాలని పిలుపునిస్తున్నా. ప్రభుత్వానికి ప్రజలు సహకరిస్తేనే స్వచ్ఛత లక్ష్యం సాధ్యం. పచ్చదనం, పరిశుభ్రతతోనే స్వర్ణాంధ్ర నిర్మాణం పూర్తి అవుతంది. తెలుగు జాతి భవిష్యత్తును రక్షించే బాధ్యత తాను తీసుకున్నానని, పూర్తి పారదర్శకంగా సుపరిపాలన అందిస్తున్నాం. ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతిని సహించబోం. ప్రజా రాజధాని అమరావతిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి. గతంలో జన్మభూమి కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారు స్పందించిన స్ఫూర్తి కొనసాగాలని ఆకాంక్షిస్తున్నా. సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, చెరువుల పునరుద్ధరణ, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి ద్వారా సురక్షితమైన తాగునీరు, మెరుగైన పారిశుధ్య వ్యవస్థను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం' అని సీఎం అన్నారు.

### అక్టోబర్ 2 నాటికి చెత్త రహిత రాష్ట్రంగా..

ఇంటింటికీ చెత్త సేకరణ కోసం 126 ఎలక్ట్రిక్ ఆటోలను ప్రారంభించామని, త్వరలో మరో 1104 ఇ-ఆటోలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రూ.528 కోట్లతో వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నామని, చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి కోసం రాష్ట్రంలో 8 ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ప్రతి ఇంట్లో వ్యర్థాల వర్గీకరణ ప్రారంభించాలని ప్రజలను కోరిన సీఎం, స్వచ్ఛ రథం ద్వారా వ్యర్థాల సేకరణ చేస్తూ రూ.16 కోట్ల విలువైన నిత్యావసర సరుకులు అందించామని తెలిపారు. గత పాలకులు రోడ్లపై పేరుకుపోయేలా వదిలేసిన చెత్త కారణంగా భూగర్భజలాలు కలుషితమయ్యాయని, వారు వదిలేసిన 140 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించామని చెప్పారు. అక్టోబర్ 2 నాటికి రాష్ట్రాన్ని చెత్త రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛ పథం, ఆపరేషన్ క్లీన్ స్వీప్ వంటి కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు.

### పట్టి సీమను అడ్డుకునేందుకు ప్రయత్నించారు

'12 ఏళ్ల క్రితం కృష్ణా డెల్టాకు నీటి ప్రవాహాలు తగ్గిపోవడంతో దేశానికి అన్నపూర్ణగా పేరొందిన ఈ ప్రాంతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. అందుకే 12 నెలల్లో పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తరలించాం. ఈసారి 48 శాతం వర్షపాతం లోటు ఉన్నప్పటికీ, ఎగువ నుంచి ప్రకాశం బ్యారేజీకి నీరు రాకున్నా పట్టిసీమ ద్వారా డెల్టాకు నీరు అందిస్తున్నాం. ఇప్పటివరకు 450 టీఎంసీల నీటిని తరలించి దాదాపు రూ.50 వేల కోట్ల సంపదను సృష్టించాము. ఈ ప్రాజెక్టును అడ్డుకునేందుకు చాలామంది ప్రయత్నించినా వెనక్కి తగ్గలేదు. పోలవరం పూర్తయిన తర్వాత గ్రావిటీ ద్వారా డెల్టాకు నీరు అందిస్తాం. వంశధార నుంచి పెన్నా వరకు నదుల అనుసంధానం చేసి రాష్ట్రంలో కరువు సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం' అని ముఖ్యమంత్రి తెలిపారు.

### అక్వా, వ్యవసాయ రంగాలకు పూర్తి మద్దతు

నీరు లేకుంటే అక్వా పరిశ్రమ ఉండదని, ప్రస్తుతం రొయ్యల ధరలు, మేత ధరల పెరుగుదల వంటి సమస్యలపై ఇప్పటికే కేంద్రంతో చర్చించామని సీఎం అన్నారు. ఈ ప్రాంత అక్వా పరిశ్రమను ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడతామని, రూ.1.50 యూనిట్ చొప్పున విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. కాలుష్య నియంత్రణతోనే దిగుబడి, నాణ్యత పెరుగుతుందని, ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఆహార పదార్థాల నాణ్యత పరీక్షలు కఠినమవుతున్న నేపథ్యంలో ప్రకృతి సేద్యంపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. పీఎం కిసాన్ కింద రైతుల ఖాతాల్లో ఏటా రూ.20 వేల వరకు జమ అవుతున్నాయని, పొగాకు రైతులను కూడా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి తెలిపారు.

### ఈ నెల 22 నుంచి తల్లికి వందనం

ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని సీఎం తెలిపారు. ఈ నెల 22 నుంచి 24 తేదీల మధ్య "తల్లికి వందనం" పథకం కింద తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని చెప్పారు. ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోయినా పేదల పక్షాన నిలిచే మనసుంది అని ఆయన అన్నారు. అంగన్వాడీ సిబ్బంది, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పనిచేసే వారికి కూడా ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. తల్లికి వందనం కింద 67,47,197 మంది విద్యార్థులకు సంబంధించి రూ.10,122 కోట్లను తల్లుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పి.నారాయణ, కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, ఎంపీ బాలశౌరి, స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తదితర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# గోదావరిలో విషాదం

- చేపల వేటకు వెళ్లి ఐదుగురు మృతి
- పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగూడెం వద్ద దుర్ఘటన
- గాలింపు అనంతరం ఐదుగురి మృతదేహాల స్వాధీనం
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంతాపం



**పోలవరం/అమరావతి, జూలై 18 (సమయం న్యూస్):** అల్లూరి సీతారామరాజు (పోలవరం) జిల్లా ఎటపాక మండల పరిధిలో శనివారం ఘోర దుర్ఘటన చోటుచేసుకుంది. గొల్లగూడెం వద్ద గోదావరి నదిలోకి చేపల వేటకు వెళ్లిన ఐదుగురు ప్రాణాలు కోల్పోవడంతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. మృతి చెందిన వారంతా మండలంలోని గొమ్ము కొత్తగూడెం గ్రామానికి చెందిన ఊకె సుశీల (37), ఊకె లక్ష్మి (37), తుర్రం భారతి (40), భాసుబోయిన బాలరాజు (38), ఊకె రమేశ్ (38)గా పోలీసులు గుర్తించారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గొమ్ము కొత్తగూడెం గ్రామానికి చెందిన ఈ ఐదుగురు శనివారం ఉదయం జీవనోపాధి కోసం గోదావరి నదిలో చేపలు పట్టేందుకు వెళ్లారు. నదిలో వేట సాగిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తూ ఒకరి తర్వాత ఒకరు నీటి ఉధృతికి లోనై గల్లంతయ్యారు. గట్టుపై ఉన్న స్థానికులు ప్రమాదాన్ని గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు స్థానిక జాలరులు, గజ ఈతగాళ్ల సహాయంతో నదిలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. గంటల తరబడి శ్రమించి చివరకు ఐదుగురి మృతదేహాలను విగతజీవులుగా బయటకు తీశారు. ఒకే గ్రామానికి చెందిన ఐదుగురు నదిలో మునిగి మరణించడంతో గొమ్ము కొత్తగూడెం గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. బాధిత కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలపై పడి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తీరు స్థానికులను కలచివేసింది.

### ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, హోంమంత్రి తీవ్ర దిగ్భ్రాంతి

గోదావరి నదిలో ఐదుగురు మృత్యువాత పడిన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాద వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన.. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని సహాయ సహకారాలను తక్షణమే అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ దుర్ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి సహాయక చర్యలను సమీక్షించిన పవన్.. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. అలాగే, హోంమంత్రి వంగలపూడి అనిత ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర దర్యాప్తు జరపాలని ఆదేశించారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ఆమె ఆకాంక్షించారు.



# అమరావతికి ముఖద్వారంగా విజయవాడ విమానాశ్రయం

- రూ.77 కోట్లతో నిర్మించిన కొత్త ఏటీసీ సేవల భవనం ప్రారంభం
- కొత్త టెర్మినల్ నిర్మాణ పనులను పరిశీలించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



**విజయవాడ, జూలై 19 (సమయం న్యూస్):** అమరావతికి ముఖద్వారంగా నిలిచే విజయవాడ విమానాశ్రయాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అధికారులను ఆదేశించారు. రూ.77 కోట్ల వ్యయంతో నిర్మించిన కొత్త ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) సేవల భవనాన్ని ఆదివారం ప్రారంభించిన ఆయన, అనంతరం నిర్మాణంలో ఉన్న కొత్త టెర్మినల్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా కొత్త ఏటీసీ భవనం ముందు మొక్కలు నాటారు. అనంతరం కొత్త టెర్మినల్‌లోని వివిధ విభాగాల నిర్మాణ పురోగతిని సమీక్షించి, ప్రతి అంశంలో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు, నిర్మాణ సంస్థ ప్రతినిధులకు సూచించారు. అమరావతి రాజధాని ప్రాంత ప్రత్యేకతను ప్రతిబింబించేలా టెర్మినల్ రూపకల్పన ఉండాలని, ప్రయాణికులు విమానాశ్రయంలో అడుగుపెట్టినప్పటి నుంచి బయలుదేరే వరకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు, ఆహ్లాదకరమైన అనుభూతి కలిగేలా ల్యాండ్‌స్కేపింగ్, ఇతర సదుపాయాలను తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షలకు అనుగుణంగా అనుసంధానిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో విజయవాడ విమానాశ్రయం కీలక పాత్ర పోషిస్తుందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. కొత్త టెర్మినల్ పూర్తయిన తర్వాత అమరావతికి ఇది ప్రధాన ముఖద్వారంగా మారి, ప్రాంత ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ అధికారులు, విజయవాడ విమానాశ్రయ అధికారులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధ యుగంలో కొత్త బాధ్యతలు

- చార్టర్డ్ అకౌంటెంట్ల సదస్సులో పాల్గొన్న సత్యకుమార్ యాదవ్
- మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాదన్న కృత్రిమ మేధ
- వికసిత భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని పిలుపు




**విజయవాడ, జూలై 18 (సమయం న్యూస్):** విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన భారత చార్టర్డ్ అకౌంటెంట్ల సంస్థ విజయవాడ విభాగం ఆధ్వర్యంలోని 'అన్వీక' మహాసదస్సులో ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చార్టర్డ్ అకౌంటెంట్లు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన, కృత్రిమ మేధ యుగంలో వారి బాధ్యతలు మరింత పెరిగాయని పేర్కొన్నారు. కృత్రిమ మేధ అనేది నిర్ణయాలకు సహాయపడే ఒక సాధనం మాత్రమేనని, తుది నిర్ణయం తీసుకోవడం, ధృవీకరణ చేయడం, నాయకత్వం వహించడం వంటి కీలక అంశాలు మాత్రం మానవ మేధస్సుపైనే ఆధారపడి ఉంటాయని ఆయన తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించుకోవడంతో పాటు వృత్తిపరమైన విలువలను కాపాడుకోవడం అత్యంత అవసరమని సూచించారు. చార్టర్డ్ అకౌంటెంట్లు నిజాయితీ, నైపుణ్యం, బాధ్యతతో పనిచేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించాలని సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. మారుతున్న సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా కొత్త నైపుణ్యాలను అలవరచుకుని యువత ముందుకు సాగాలని సూచించారు. కృత్రిమ మేధ విస్తరిస్తున్న నేపథ్యంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ వృత్తి ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. పారదర్శకత, విశ్వసనీయత, నైతిక విలువలను కాపాడుకోవడం ద్వారా ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించవచ్చని పేర్కొన్నారు. వికసిత భారత నిర్మాణంలో చార్టర్డ్ అకౌంటెంట్ల పాత్ర అత్యంత కీలకమని ఆయన తెలిపారు. దేశ అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, వ్యాపార రంగం బలోపేతానికి ఆర్థిక క్రమశిక్షణతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం అవసరమని వివరించారు. ఈ మహాసదస్సులో చార్టర్డ్ అకౌంటెంట్లు, విద్యార్థులు, వృత్తి నిపుణులు, వివిధ రంగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వృత్తి నైపుణ్యాల పెంపు, సాంకేతిక పరిణామాలు, కృత్రిమ మేధ వినియోగం వంటి అంశాలపై పలువురు నిపుణులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# పరిశ్రమలతో సీఎస్ఆర్ నిధుల వెల్లువ

- గ్రామాల అభివృద్ధికి కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు దోహదం
- బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత
- రూ.6 కోట్లతో రొద్దంలో ప్రాథమిక ఆసుపత్రి నిర్మాణానికి భూమిపూజ
- కియా పరిశ్రమను వెళ్లగొట్టేందుకు జగన్ కుట్ర పన్నారని విమర్శ




**రొద్దం (శ్రీసత్యసాయి జిల్లా), జూలై 18 (సమయం న్యూస్):** రాష్ట్రంలో భారీ ఎత్తున పరిశ్రమలు ఏర్పాటవుతుండటంతో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులు గ్రామాల అభివృద్ధికి పెద్ద ఎత్తున అందుబాటులోకి వస్తున్నాయని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు. పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూడా ఊతం లభిస్తోందని పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా రొద్దం మండల కేంద్రంలో రూ.6 కోట్ల సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి మంత్రి సవిత, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌తో కలిసి భూమిపూజ చేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ, ఆసుపత్రి నిర్మాణానికి నిధులు అందించిన బెల్ ఎలక్ట్రానిక్స్ సంస్థ డైరెక్టర్ రజినీశ్ శర్మ, సంస్థ ప్రతినిధి సంజయ్ అగర్వాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పాలసముద్రం చెరువు అభివృద్ధికి కూడా సంస్థ సహకరించాలని కోరారు. పెనుకొండలో రూ.12 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఐటీఐ కళాశాల నిర్మాణం చేపడుతున్నామని, జిల్లాలో పరిశ్రమలు పెరగడంతో సీఎస్ఆర్ నిధుల ప్రవాహం అధికమై గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. రాయలసీమను పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంతో స్టీల్ ప్లాంట్లు, సిమెంట్ పరిశ్రమల విస్తరణ, రాయల్ ఎన్‌ఫీల్డ్, యుద్ధ విమానాల తయారీ యూనిట్లు, కియా కార్ల పరిశ్రమ, సోలార్, డ్రోన్ల తయారీ పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయని చెప్పారు. వీటి ద్వారా ఆదాయం, ఉపాధితో పాటు సీఎస్ఆర్ నిధుల రూపంలో గ్రామాలకు అదనపు ప్రయోజనాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన మంత్రి, సీఎస్ఆర్ నిధుల వినియోగంపై వారికి అవగాహన లేదని ఆరోపించారు. కియా పరిశ్రమను రాష్ట్రానికి తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేశారని, అయితే గత ముఖ్యమంత్రి జగన్ ఆ పరిశ్రమను వెళ్లగొట్టేందుకు కుట్ర పన్నారని విమర్శించారు. అయినప్పటికీ కియా పరిశ్రమను కాపాడగలిగామని, ప్రస్తుతం వేలాది మందికి ఉపాధి కల్పిస్తోందని తెలిపారు. అవినీతికి తావులేకుండా రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.

# గోల్ఫ్ టూరిజం అభివృద్ధిపై కపిల్ దేవ్‌తో మంత్రి కందుల దుర్గేష్ చర్చలు

**అమరావతి, జులై 18 (సమయం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గోల్ఫ్ టూరిజం అభివృద్ధి, తద్వారా పర్యాటక రంగాన్ని బలోపేతం చేసే అంశాలపై రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ నోయిడా (ఢిల్లీ)లో సుప్రసిద్ధ క్రికెటర్ గోల్ఫ్ క్రీడాకారుడు, పీజీటీఐ అధ్యక్షుడు కపిల్ దేవ్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గోల్ఫ్ టూరిజం విస్తరణకు ఉన్న అవకాశాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా విశాఖపట్నం, అమరావతి ప్రాంతాలలో గోల్ఫ్ పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు గల సాధ్యాసాధ్యాలను మంత్రి దుర్గేష్.. కపిల్ దేవ్‌కు వివరించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన క్షేత్రస్థాయి పరిశీలన కోసం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించాల్సిందిగా కపిల్ దేవ్‌ను మంత్రి దుర్గేష్ అధికారికంగా ఆహ్వానించారు.




# జగన్ 2.0 యాప్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- పార్టీకి ప్రజలే బలం.. ప్రజలకు వెన్నుదన్నుగా జగన్ 2.0 యాప్
- ప్రతి నాయకుడు, కార్యకర్త తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలి
- మాజీ మంత్రి, నగరి వైఎస్సార్సీపీ సమన్వయకర్త ఆర్.కే. రోజా

**నగరి, జూలై 18(సమయం న్యూస్):** పార్టీ కార్యకలాపాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, పార్టీ అధికారిక కార్యక్రమాల సమాచారాన్ని ప్రజలకు వేగంగా చేరవేసేందుకు జగన్ 2.0 యాప్ కీలక వేదికగా నిలుస్తుందని మాజీ మంత్రి, నగరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త ఆర్.కే. రోజా అన్నారు. నగరిలోని వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో ఆమె ఆధ్వర్యంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి "పార్టీకి ప్రజలే బలం – ప్రజలకు వెన్నుదన్నుగా జగన్ 2.0 యాప్" పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ, ప్రజా సమస్యలు, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, వైఎస్సార్సీపీపై జరుగుతున్న కుట్రలు, నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న దాడులు, పార్టీ అధికారిక కార్యక్రమాలు, ప్రెస్‌మీట్లు, ప్రజా ఉద్యమాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజల్లోకి వేగంగా తీసుకెళ్లడంలో జగన్ 2.0 యాప్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రతి వైఎస్సార్సీపీ నాయకుడు, కార్యకర్త, అభిమాని తప్పనిసరిగా జగన్ 2.0 యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. "పార్టీకి ప్రజలే బలం – ప్రజలకు వెన్నుదన్నుగా జగన్ 2.0 యాప్" అనే నినాదంతో ప్రతి ఇంటికి చేరువై పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, మండల, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు, బూత్ కమిటీలు, అనుబంధ విభాగాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూతురుపై తండ్రి లైంగిక దాడి


## గాజువాకలో దారుణం

**విశాఖపట్నం, జూలై 18 (సమయం న్యూస్):** విశాఖపట్నం నగరంలోని గాజువాక పరిధిలో ఓ దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ వ్యక్తి తన కుమార్తెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధిత యువతి మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు సమాచారం. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని నిందితుడు అత్యాచారానికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది. మహిళలు, బాలికలపై జరిగే నేరాల విషయంలో కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. నిందితుడిని త్వరలోనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

# హిట్ అండ్ రన్ కేసులో ఇద్దరు పోలీసులపై వేటు

**శ్రీకాకుళం, జూలై 18 (సమయం న్యూస్)::** వైసీపీ నేత, మాజీమంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడు హిట్ అండ్ రన్ కేసులో కాశీబుగ్గ పోలీసులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. విధుల్లో అలసత్వం, నిందితులకు సహకరించారన్న ఆరోపణలతో ఇద్దరు పోలీసులపై వేటు పడింది. కాశీబుగ్గ సీఐ రామకృష్ణను ఉన్నతాధికారులు వీఆర్‌కు పంపించారు. ఇప్పటికే ఎస్ఐ సునీల్‌ను వీఆర్‌కు పంపిస్తూ ఉత్తర్వులు జారీ అయిన విషయం తెలిసిందే. మొదటి నుంచి కాశీబుగ్గ పోలీసుల తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రోడ్డు ప్రమాద కేసులో సాక్ష్యులను తారుమారు చేయటంలో కాశీబుగ్గ పోలీసుల పాత్ర ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

# పవన్ కల్యాణ్‌కు లోకేశ్ పరామర్శ



**హైదరాబాద్, జూలై 18 (సమయం న్యూస్):** కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. హైదరాబాద్ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పవన్‌ను కలిసిన ఆయన.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యుల సూచనలు పాటించి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఇటీవల ముంబయిలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆస్పత్రిలో పవన్ కల్యాణ్ శస్త్రచికిత్స చేయించుకున్న సంగతి తెలిసిందే. ఆర్థోపెడిక్ సర్జన్, స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ దిన్షా పార్థీవాలా నేతృత్వంలో వైద్యుల బృందం పవన్ కుడి భుజానికి సర్జరీ చేసింది.

## సంపాదకీయం



# కాళేశ్వరం వివాదం

## ఆత్మరక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం!

దొంగలుపడ్డ ఆరు నెలలకు ...అన్న చందంగా ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు కావస్తున్న తరుణంలో ఇప్పుడు ధరణిపై విచారణకు ఓ కమిటీని వేయాలని రేవంత్ సర్కార్ తీసుకున్న నిర్ణయం నవ్వులు తెప్పించేదిగా ఉంది. కెసిఆర్, బిఆర్ఎస్ అవినీతిపై పెద్దపెద్ద మాటలు మాట్లాడి అధికారంలోకి వచ్చిన రేవంత్ ఇప్పటి వరకు పైసా అవినీతిని నిరూపించ లేకపోయారు. కాళేశ్వరం, ధరణి, ఈ కార్ రేస్, పవర్ ప్లాంట్లు, విద్యుత్ ఒప్పందాలు తదితర అంశాలన్నీ ఇప్పుడు ప్రచార వస్తువుగా మారాయి. కేవలం బిఆర్ఎస్‌పై రాజకీయంగా పైచేయి సాధించేందుకు మాత్రమే విమర్శలు చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా కాళేశ్వరం కూలేశ్వరం అంటూ చేసిన ఆరోపణల్లో ఇంచు కూడా ముందుకు కదలలేదు. లక్షకోట్లు పెట్టిన ప్రాజెక్ట్ పడావు పడ్డది. దానిని ఎలాగైనా వినియోగంలోకి తేవడం ద్వారా ప్రజాధనాన్ని కాపాడాలన్న ముందుచూపు లేకుండా పోయింది. ఎంతసేపు రాజకీయంగా విమర్శలు తప్ప ఈ ప్రభుత్వం గత బిఆర్ఎస్ చేసిన అవినీతిపై ఎలాంటి పురోగతి సాధించలేదు. రేవంత్ రెడ్డి దీనిని కేవలం రాజకీయంగా ఉపయోగించు కుని బిఆర్ఎస్‌ను భ్రష్టు పట్టించే యోచనలో ఉన్నారా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఎందుకంటే కాళేశ్వరాన్ని పక్కన పెట్టి ఇప్పుడు మళ్లీ ప్రాణహిత అంటూ పల్లవి అందుకున్నారు. ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడం, వినిగింలోకి ఎలా తేవడం అన్న ఆలోచన పక్కన పెట్టారు. అందుకే నిత్యం కాళేశ్వరం ప్రాజెక్టు వివాదం కొనసాగుతూనే ఉంది. రాజకీయ విమర్శలకు కాళేశ్వరం వేదికగా మారుతోంది. పరస్పర విమర్శలు తప్ప గోదావరి జలాలను ఎలా ఉపయోగించుకోవాలన్నది ఆలోచించడం లేదు. కాలేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటి విడుదల వ్యవహారం కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు, పరస్పర ప్రజెంటేషన్లకు కేంద్రంగా మారింది. ఎల్‌నినో ప్రభావంతో వానలు వెనక్కి పోయాయి. మరో వైపు కాళేశ్వరం నుంచి గోదావరి జలాలు తరలింపు అసాధ్యమని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని పూర్తి చేసినప్పటికీ మెడిగడ్డ వద్ద కొన్ని పిల్లర్లు కుంగడంతో ఇక అది పనికిరాదన్న రీతిలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మోటర్లు, కాలువలు అంతా వృధా అవుతున్నాయి. ఇదే విషయాన్ని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ప్రస్తావిస్తే.. ఆయనను బిఆర్ఎస్ ఏజెంట్‌గా అభివర్ణించి విమర్శలతో దాడి చేశారు. నిజానికి గత 2023 శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్ ఓటమిలో కాళేశ్వరం, ధరణి అక్రమాలు ప్రధాన భూమిక పోషించాయి. అధికారంలోకి రావడానికి అనేకానేక హామీలు, వాగ్దానాలు గుప్పించిన రేవంత్ సర్కార్ ఇప్పుడు గుడ్డెద్దు చేలో పడ్డదన్నట్లుగా సాగుతున్నారు. పదికాలాలపాటు పనికి వచ్చే పనులు చేయడం లేదు. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎలాంటి విధానం అనుసరిం చాలన్న దానిమీద సరైన అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారు. కాళేశ్వరం పిల్లర్లను పునరుద్ధరించే ప్రయత్నాలు చేసి, నీటిని వినియోగంలోకి తీసుకుని వచ్చివుంటే, ఈయేడు మంచి ఫలితాలు వచ్చేవి. ప్రభుత్వానికి మంచిపేరు వచ్చేది. కానీ కాళేశ్వరం ప్రాజెక్టను ఉ పయోగించరాదన్న మొండి వైఖరితో రేవంత్ ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఆ ప్రాజెక్టు భద్రత ప్రమాదంలో ఉందని నేషనల్ డామ్ సేప్టి అథారిటి చెప్పిందని, అందువల్ల అక్కడ నీటిని వినియోగంలోకి తసీఉకుని రావడం అసాధ్యమని చెబుతున్నారు. కాళేశ్వరం ఎటిఎంగా మారిందని గతంలో బిజెపి కూడా ఆరోపించింది. రేవంత్ రెడ్డి కూడా ఇదే ప ÷-రచారం చేశారు. పోనీ అలాగని ఇందులో జరిగిన అవినీతిని వెలికితీసి కెసిఆర్ తదితరులను దోషులుగా నిలబెట్టి ఉంటే రేవంత్ ఇమేజ్ పెరిగేది. కానీ ఆరోపణలతోనే రెండున్నరేళ్లుగా కాలయాపన చేస్తున్నారు. కాళేశ్వరం కమిషన్‌ను కూడా ఏర్పాటు చేశారు. జస్టిస్ పిసి ఘోష్ కమిటీ రిపోర్టుపై హైకోర్టు స్టే విధించింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి ఇరిగేషన్ మంత్రి హరీష్ రావులను అరెస్టు చేస్తారేమో అన్నంతగా ప్రచారం జరిగింది. అంతా తు-స్సుమంది. ఇప్పుడు కమిషన్ రిపోర్టుకు కూడా పెద్ద విలువ లేకుండా పోయిందా అన్న అనుమానాలు వస్తున్నాయి. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు బారేజీలైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద నీరు నిల్వచేసి పంప్‌హౌస్‌ల ద్వారా నీటిని తోడి ఆయా ప్రాంతాలలో ఉన్న రిజర్వాయిర్‌లను నింపాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. ఇందుకు రేవంత్ ససేమిరా అనడంతో చంద్రబాబు కోసం గోదావరి జలాలలను కిందికి జారవిడు-స్తున్నారని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఒక వైపు వర్షాభావ పరిస్థితులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అందువల్ల వర్షాలు తక్కువగా ఉన్న ప్రాంతాలకు నీరు ఎలా ఇవ్వవచ్చా అన్నదానిపై ఆలోచన చేసి ఉండాల్సింది. కేసీఆర్ కట్టించినంత మాత్రాన ఆ ప్రాజెక్టు కెసిఆర్‌ది అయిపోదు. ఇదంతా ఒక ఎత్తయితే ఇప్పుడు రాజకీయంగా రేవంత్‌ను ఏకిపారేయడంలో బిఆరెస్ మెల్లగా పైచేయి సాధిస్తోంది. మంత్రులు అవినీతిలో కూరుకు పోయారని కెటిఆర్, హరీష్ రావులు రోజూ విమర్శలు చేస్తున్నారు. కమీషన్లు లేనిదే మంత్రులు కాలు బయటపెట్టడం లేదని అంటున్నారు. ఈ ఎదురుదాడితో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఓ రకంగా ఆత్మరక్షణలో పడిపోయింది. సింగరేణి తదితర విషయాల్లో గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్లు అయ్యింది. ఈ క్రమంలోనే వాదోపవాదాలు, విమర్శ, ప్రతి విమర్శలతో రాజకీయ వేడెక్కింది. అవినీతి అంటూ ఆరోపించిన రేవంత్ నిరూపించలేదు. దీనికి బదులుగా కేటీఆర్, హరీష్‌రావులే గట్టిగా బదులు ఇస్తున్నారు. దీనివల్ల కూడా రేవంత్ అసహనానికి గురి అవుతున్నారనిపిస్తోంది. ఒక వేళ నిజంగానే గోదావరి నీటిని లిఫ్ట్ చేయడంలో ఇబ్బంది ఉంటే, ఎన్‌డిఎస్ఎ నివేదికపై అఖిలపక్షం నిర్వహించి చర్చ చేయాలి. బారేజీల వద్దకు, పంప్ హౌస్‌ల వద్దకు రిటైర్డ్ ఇంజనీర్లను తీసుకునివెళ్లి ఇరిగేషన్ అధికారుల ద్వారా పరిస్థితిని వివరించాలి. కానీ ఇవేవీ చేయకపోవడంతో ఇప్పుడు కాళేశ్వరమే బిఆర్ఎస్‌కు ఆక్సిజన్ నింపుతోంది.





# భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయం

- 'విక్రమ్-1' తొలి ప్రయోగం విజయవంతం
- దేశ తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్‌తో చరిత్ర సృష్టించిన స్కైరూట్
- 35 నిమిషాల ఆలస్యానంతరం నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్
- 450 కిలోమీటర్ల కక్ష్యలో ఆరు పేలోడ్ల విజయవంత ప్రవేశం
- స్కైరూట్ బృందానికి ప్రధాని మోదీ సహా పలువురి అభినందనలు



**శ్రీహరికోట, జూలై 18:** భారత అంతరిక్ష రంగంలో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. హైదరాబాద్‌కు చెందిన ప్రైవేటు అంతరిక్ష సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ రూపొందించిన 'విక్రమ్-1' రాకెట్ తొలి ప్రయోగంలోనే విజయవంతమైంది. శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి శనివారం మధ్యాహ్నం 12.05 గంటలకు నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్, ఆరు పేలోడ్లను సుమారు 450 కిలోమీటర్ల ఎత్తులోని భూ దిగువ కక్ష్యలో విజయవంతంగా ప్రవేశపెట్టింది. దీంతో ప్రైవేటు సంస్థ అభివృద్ధి చేసిన రాకెట్ ద్వారా ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపిన దేశాల సరసన భారత్ నిలిచింది. 'మిషన్ ఆగమన' పేరుతో చేపట్టిన ఈ ప్రయోగం తొలుత ఉదయం 11.30 గంటలకు జరగాల్సి ఉంది. రాకెట్ స్వయంచాలక ప్రయోగ క్రమం చివరి దశలో నిలిచిపోవడంతో ప్రయోగాన్ని తాత్కాలికంగా వాయిదా వేశారు. శాస్త్రవేత్తలు సాంకేతిక సమస్యను గుర్తించి సరిచేయడంతో 35 నిమిషాల అనంతరం రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించారు. ప్రయోగం ప్రారంభమైన సుమారు 15 నిమిషాల్లోనే



పేలోడ్లు నిర్దేశిత కక్ష్యలోకి చేరాయి.

### ఆరు పేలోడ్లతో అంతరిక్ష యానం

విక్రమ్-1 రాకెట్ ద్వారా రెండు ఉపగ్రహాలతో పాటు వివిధ సంస్థలకు చెందిన సాంకేతిక ప్రదర్శన పేలోడ్లను అంతరిక్షంలోకి పంపారు. గ్రహా స్పేస్, కాస్మోసెర్వ్, డీక్యూబ్‌డ్ సంస్థల పేలోడ్లతో పాటు స్కైరూట్ రూపొందించిన 'స్కోపా' కూడా ఇందులో ఉంది. రాకెట్‌లోని ప్రొపల్షన్, దశల విభజన, ఏవియానిక్స్, టెలిమెట్రీ, మార్గదర్శక, నావిగేషన్, నియంత్రణ వ్యవస్థల పనితీరును ఈ ప్రయోగం ద్వారా పరీక్షించారు. సేకరించిన సమాచారాన్ని భవిష్యత్తు వాణిజ్య ప్రయోగాలకు వినియోగించనున్నట్లు స్కైరూట్ తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ స్వహస్తాలతో 'వందేమాతరం' అని రాసిన ప్రత్యేక పోస్టుకార్డును కూడా రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపారు. శాస్త్రవేత్తలు, వ్యోమగాములు, స్కైరూట్ సభ్యులు పంపిన చేతిరాత సందేశాలతో పాటు భారత శాస్త్రవేత్తలు సర్ సీవీ రామన్, విక్రమ్ సారాభాయ్, ఏపీజే అబ్దుల్ కలాం సూక్ష్మ రూపాలతో రూపొందించిన విక్రమ్-1 నమూనాను ప్రత్యేక పేలోడ్ పెట్టెలో ఉంచారు.

### ఏడంతస్తుల ఎత్తు.. దేశీయ సాంకేతికత

సుమారు 22 మీటర్ల ఎత్తు కలిగిన విక్రమ్-1ను పూర్తిగా కార్బన్ మిశ్రమ పదార్థాలతో నిర్మించారు. మూడు ఘన ఇంధన దశలు, తిరిగి పనిచేయగల ద్రవ ఇంధన తుది దశతో రాకెట్‌ను రూపొందించారు. దేశీయంగా అభివృద్ధి చేసిన త్రిమితీయ ముద్రిత ఇంజిన్‌ను ఇందులో వినియోగించారు. సుమారు 350 కిలోల బరువున్న చిన్న ఉపగ్రహాలను భూ దిగువ కక్ష్యలోకి తీసుకెళ్లే సామర్థ్యం దీనికి ఉంది. స్కైరూట్ సంస్థ 2022లో 'విక్రమ్-ఎస్' ఉపకక్ష్య రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. తాజాగా విక్రమ్-1 ద్వారా దేశ తొలి ప్రైవేటు ఆర్బిటల్ ప్రయోగాన్ని పూర్తి చేసి అంతర్జాతీయ వాణిజ్య అంతరిక్ష మార్కెట్‌లోకి అడుగుపెట్టింది.

### స్కైరూట్ బృందానికి మోదీ అభినందనలు

విక్రమ్-1 ప్రయోగం విజయవంతమైన వెంటనే ప్రధాని నరేంద్ర మోదీ స్కైరూట్ బృందంతో ఫోన్‌లో మాట్లాడి అభినందించారు. ప్రయోగాన్ని ప్రత్యక్షంగా వీక్షించానని, యువ శాస్త్రవేత్తలు, ఇంజినీర్ల కృషి దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని, భారత అంతరిక్ష ప్రస్థానాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. స్కైరూట్ శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు తనను కలవాలని ఆహ్వానించారు.

### నేతల హర్షం

విక్రమ్-1 విజయం భారత అంతరిక్ష రంగంలో మరో చారిత్రక మైలురాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. స్కైరూట్ ఏరోస్పేస్, ఇస్రో, ఇన్‌స్పేస్, ఎన్ఎస్ఐఎల్ బృందాలను అభినందించారు. శాస్త్రీయ సంస్థల సామర్థ్యం, పారిశ్రామికవేత్తల సృజనాత్మకత కలిస్తే అద్భుతాలు సాధించవచ్చని ఈ ప్రయోగం నిరూపించిందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ ప్రయోగాన్ని భారతీయ ప్రతిభ, శాస్త్రీయ సామర్థ్యం, ఆవిష్కరణల శక్తికి ప్రతీకగా అభివర్ణించారు. ప్రైవేటు భాగస్వామ్యంతో అంతరిక్ష రంగంలో యువతకు, అంకుర సంస్థలకు కొత్త అవకాశాలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తన కుమారుడు దేవాన్ష్‌తో కలిసి శ్రీహరికోటలోని వీక్షణ కేంద్రం నుంచి ప్రయోగాన్ని ప్రత్యక్షంగా తిలకించారు. ఇస్రో మాజీ ఛైర్మన్లు, సీనియర్ శాస్త్రవేత్తలు కూడా ప్రయోగాన్ని వీక్షించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్కైరూట్ ఘనతపై హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న సంస్థ దేశ తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించడం తెలంగాణ ఆవిష్కరణ శక్తికి నిదర్శనమన్నారు. దేశ అంతరిక్ష కలలకు తెలంగాణ చిరునామాగా నిలిచిందని స్కైరూట్ బృందాన్ని అభినందించారు.

# పర్యావరణవేత్త వాంగ్‌చుక్ ఆస్పత్రికి తరలింపు

- హైకోర్టు ఆదేశాలతో పోలీసుల నిర్ణయం
- 21 రోజుల దీక్షతో క్షీణించిన ఆరోగ్యం
- సఫ్దర్ జంగ్ ఆస్పత్రికి తరలించి చికిత్స
- దీప్కే నిరవధిక దీక్ష ప్రారంభం



**న్యూఢిల్లీ, జూలై 18:** 21 రోజులుగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరాహార దీక్ష చేస్తున్న పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు శనివారం సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించారు. వాంగ్‌చుక్‌కు తక్షణ వైద్య చికిత్స అందించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో పోలీసులు ఈ చర్య చేపట్టారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్య వర్గాలు వెల్లడించాయి. వాంగ్‌చుక్‌ను ఆసుపత్రికి తరలించే సమయంలో నిరసనకారులు అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. అనంతరం పోలీసులు ఆయనను భద్రత మధ్య సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించారు. జంతర్‌మంతర్ వద్ద శాంతిభద్రతలు పాటించాలని, నిరసనకారులు ప్రశాంతంగా వ్యవహరించాలని ఢిల్లీ పోలీసులు కోరారు. ఇదిలా ఉండగా, తన అనుమతి లేకుండా భర్తకు ఎలాంటి వైద్య చికిత్స అందించవద్దని వాంగ్‌చుక్ భార్య గీతాంజలి జె. ఆంగ్మో కోరారు. తమ కుటుంబ వైద్యుడి సలహా లేకుండా చికిత్స ప్రారంభించరాదని, అన్ని వైద్య వివరాలను కుటుంబ సభ్యులకు అందించాలని ఆమె డిమాండ్ చేశారు. నిరాహార దీక్ష కారణంగా వాంగ్‌చుక్ తీవ్ర బలహీనతతో పాటు డీహైడ్రేషన్‌కు గురయ్యారని వైద్యులు వెల్లడించారు. ఆయనకు నిరంతర వైద్య పర్యవేక్షణ, అవసరమైన చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు సఫ్దర్‌జంగ్ ఆసుపత్రి వద్ద భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఆసుపత్రిలోకి ఫోన్ తీసుకెళ్లేందుకు అనుమతి ఇవ్వలేదని, వైద్య పరీక్షల వివరాలు అందించలేదని వాంగ్‌చుక్ భార్య ఆసుపత్రి అధికారులను ప్రశ్నించారు. సోనమ్ వాంగ్‌చుక్‌ను ఆసుపత్రికి తరలించిన నేపథ్యంలో ఉద్యమం ఆగిపోదని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ప్రకటించారు. వాంగ్‌చుక్ స్థానంలో తానే నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. మద్దతుదారులు వెనకడుగు వేయకుండా జంతర్‌మంతర్‌కు తరలిరావాలని పిలుపునిచ్చారు. జులై 20న నిర్వహించనున్న 'చలో సంసద్' పాదయాత్ర యథావిధిగా కొనసాగుతుందని దీప్కే స్పష్టం చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు.

# గాయని ఎస్. జానకికి కళానిరాజనం



**నెల్లూరు, జూలై 18 ( సమయం న్యూస్):** ఏపీ జూనియర్ ఆర్టిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల్లూరులోని వెన్నెలకంటి భవన్‌లో పద్మభూషణ్ గాయని ఎస్. జానకికి శనివారం కళానిరాజనం అర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ కూరపాటి శామ్యన్ మాట్లాడుతూ, అన్ని భాషల్లో వేలాది పాటలతో భారతీయుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన జానకి గాత్ర మాధుర్యాన్ని కొనియాడారు. నేటి గాయకులు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జానకి చిత్రపటానికి నివాళులర్పించి, పేదలకు వస్త్రదానం, అన్నదానం నిర్వహించారు. జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాశ్, యనమల నాగేశ్వరరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో క్రెడిట్ అవుట్‌రీచ్ కార్యక్రమం

**పలనాడు, జూలై 18 (సమయం న్యూస్):** పలనాడు జిల్లా నరసరావుపేటలో శనివారం నిర్వహించిన వివిధ ప్రభుత్వ రంగ బ్యాంకుల క్రెడిట్ అవుట్‌రీచ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్‌ఆర్) నిధులతో అందించిన అంబులెన్సులను జెండా ఊపి ప్రారంభించారు. అలాగే బాలికలకు సైకిళ్లను పంపిణీ చేశారు. అనంతరం వివిధ రంగాలకు చెందిన లబ్ధిదారులకు రుణాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు కృష్ణదేవరాయలు, వివిధ ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అలిపిరి మెట్ల మార్గంలో తిరుమలకు చేరిన అన్నా లెజినోవా

### సుప్రభాత సేవలో పాల్గొని శ్రీవారికి మొక్కు తీర్చుకున్న పవన్ సతీమణి



**తిరుమల,జూలై 18:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజినోవా శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం సుప్రభాత సేవలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆమె అలిపిరి నుంచి కాలినడకన తిరుమలకు చేరుకోగా, శుక్రవారం రాత్రి టీటీడీ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఇటీవల పవన్ కళ్యాణ్ భుజానికి జరిగిన శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తవడంతో, మొక్కు తీర్చుకునేందుకు అన్నా లెజినోవా కాలినడకన తిరుమలకు చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఈ యాత్రకు సంబంధించిన చిత్రాలను ఆమె సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. "భక్తులతో కలిసి తిరుమల మెట్లు ఎక్కడం ఎంతో ఆనందంగా అనిపించింది" అని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు టీటీడీ అధికారులు దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం, జులై 18:** విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. శ్రీకాకుళంలో నిర్వహించే షైనింగ్ స్టార్ కార్యక్రమానికి హాజరు కావాలని జిల్లా విద్యాశాఖ తరపున డీఈవో రవిబాబు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ను ఆహ్వానించారు. శనివారం విజయనగరంలోని మంత్రి కార్యాలయంలో శ్రీకాకుళం డీఈవో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మంత్రి నారా లోకేష్ గారి సారధ్యంలో దేశంలోనే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మెరుగైన విద్యకు దిక్సూచిగా మారాలని చేసే ప్రయత్నంలో ప్రతి ఒక్కరు కూడా సహకరించాలని మంత్రి విద్యాశాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీ చంద్రభూషణ్, సన్యాసిరాజు పాల్గొన్నారు.

# ఏపీలో కొత్త వేరియంట్!

- కోవిడ్ కేసుల్లో ఒమిక్రాన్ ఆర్ఎఫ్.5 గుర్తింపు
- పుణె ల్యాబ్ నుంచి వచ్చిన నాలుగు నమూనాల ఫలితాలు
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి
- ఆందోళన వద్దు.. అప్రమత్తతే ముద్దన్న డైరెక్టర్ విష్ణువర్ధన్



**అమరావతి (సమయం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో కోవిడ్ పాజిటివ్ నమూనాల జీనోమ్ సీక్వెన్సింగ్ పరీక్షల్లో ఒమిక్రాన్ ఆర్ఎఫ్.5 వేరియంట్‌ను గుర్తించారు. ఇది కరోనా వైరస్‌లోని ఒమిక్రాన్ వేరియంట్‌కు చెందిన ఒక ఉపవంశం. ప్రపంచ వ్యాప్తంగా గుర్తించిన అనేక ఒమిక్రాన్ ఉపవంశాల్లో ఆర్ఎఫ్.5 కూడా ఒకటి. కడప జిల్లాలో నమోదైన కోవిడ్ పాజిటివ్ కేసుల్లో నాలుగు నమూనాలను వైద్య ఆరోగ్యశాఖ పుణెలోని వైరాలజీ ల్యాబ్‌కు పంపింది. వాటి ఫలితాలు తాజాగా అందాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడారు. పుణె నుంచి అందిన ఫలితాలతో పాటు రాష్ట్రంలోని తాజా పరిస్థితుల గురించి వారితో చర్చించి ఓ ప్రకటన జారీ చేశారు.

### ఆందోళన అక్కర్లేదు

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ వేరియంట్‌ను సాధారణ జీనోమిక్ పర్యవేక్షణలో భాగంగా పరిశీలిస్తోంది. ఒమిక్రాన్ ఆర్ఎఫ్.5ను సార్స్-కోవ్-2 గా పర్యవేక్షిస్తోందని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ విష్ణువర్ధన్ తెలియజేశారు. సింగపూర్‌తో పాటు ఆగ్నేయాసియాలోని కొన్ని దేశాల్లో ఆర్ఎఫ్.5 కేసులు ఎక్కువగా నమోదయ్యాయి. అయితే ప్రస్తుతం అందుబాటులో ఉన్న శాస్త్రీయ ఆధారాల ప్రకారం ఆర్ఎఫ్.5 ఇతర ఒమిక్రాన్ వేరియంట్లతో పోలిస్తే ప్రమాదకరమని చెప్పేందుకు ఎలాంటి ఆధారాలు లేవు. అందువల్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డాక్టర్ విష్ణువర్ధన్ స్పష్టం చేశారు.

### ఆర్ఎఫ్.5 అంటే ఏమిటి?

ఆర్ఎఫ్.5 అనేది సార్స్-కోవ్-2 వైరస్‌కు చెందిన ఒమిక్రాన్ వేరియంట్ ఉప-వంశం. ఇది జేఎన్.1 వేరియంట్ నుంచి సహజ పరిణామానికి గురైన ఉప-వంశం. ఇది రీకాంబినెంట్ వేరియంట్ కాదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనిని సాధారణ జీనోమిక్ పర్యవేక్షణలో భాగంగా నిరంతరం పరిశీలిస్తోంది. డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ.. ఆర్ఎఫ్.5 లక్షణాలు ఇతర ఒమిక్రాన్ ఉప-వేరియంట్ల లక్షణాల మాదిరిగానే ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా గొంతు నొప్పి, దగ్గు, జ్వరం, తలనొప్పి, ముక్కు కారడం, మూసుకుపోవడం, అలసట, శరీర నొప్పులు వంటి లక్షణాలు ఉంటాయని వివరించారు.

### సన్నద్ధంగా ఉన్నాం

రాష్ట్రంలో చెదురుముదురుగానే కేసులు నమోదవుతున్నాయని, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు ఆసుపత్రులు పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉన్నాయని మంత్రి సత్య కుమార్ తెలిపారు. బోధన ఆస్పత్రుల్లో ప్రత్యేక వార్డులతో పడకలను సిద్ధం చేస్తున్నామన్నారు. కోవిడ్ కేసుల గుర్తింపునకు అవసరమైన కిట్లతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను సమకూరుస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 16 కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ఈ నెల 16వ తేదీ నాటికి 12 కేసులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

# కడుపునిండా భోజనం.. మెరుగైన వసతులు!



- సిద్ధవటం హాస్టల్‌లో సదుపాయాల పరిశీలన
- గత ప్రభుత్వంలో దారుణంగా మెనూ
- ఆకలి తీరుస్తున్న నాణ్యమైన సన్న బియ్యం
- టీడీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు

**సిద్ధవటం (సమయం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాలకు మెరుగైన వసతులు కల్పించిందని, వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు సూచించారు. మండల కేంద్రమైన సిద్ధవటంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారాన్ని శనివారం ఆయన పరిశీలించారు. రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి చమ్మర్తి జగన్మోహన్ రాజు ఆదేశాలతో వసతి గృహాల్లోని సదుపాయాలపై ఆరా తీశారు.

### శుభ్రంగా వసతి గృహం

హాస్టల్ లోని టాయిలెట్లు, బాత్రూంలు, వంట గది తదితర పరిసరాలు అత్యంత శుభ్రంగా ఉన్నాయని శ్రీనివాసులు సంతోషం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీ, బీసీ బాలుర వసతి గృహాల్లో మెనూ నాణ్యత సరిగా లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడేవారని ఆయన గుర్తుచేశారు. ఆ పరిస్థితుల నుంచి మార్పు తీసుకొస్తూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి విద్యార్థి కడుపునిండా తినే విధంగా నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. తాము కడుపునిండా భోజనం తింటున్నామని విద్యార్థులు సైతం ఆనందం వ్యక్తం చేశారన్నారు.

### సంక్షేమానికి పెద్దపీట

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యార్థులకు అత్యుత్తమ సదుపాయాలు ఏర్పాటు చేశారని శ్రీనివాసులు కొనియాడారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య, వైద్యం, సంక్షేమంపై పెద్దపీట వేసి విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు ఇలాంటి సదుపాయాలు కరువయ్యాయని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, భవనాసి, మునెయ్య, విద్యార్థులతో పాటు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలలో ఎమ్మెల్సీ తనిఖీ!

- చిన్న కొత్తపల్లి బడికి పూర్వ వైభవం
- మళ్లీ ప్రాథమికోన్నత స్థాయికి పెంపు
- సమస్యల పరిష్కారానికి హామీ



**ఒంటిమిట్ట (సమయం న్యూస్):** మండలంలోని చిన్న కొత్తపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలతో పాటు అంగన్వాడీ కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి తనిఖీ చేశారు. బడిని పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కాసేపు ముచ్చటించారు. గత ఏడాది హేతుబద్ధీకరణలో భాగంగా ఈ పాఠశాలను కేవలం ప్రాథమిక పాఠశాలగా మార్చారు. దీంతో తమ పిల్లలు చదువు కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లడం కష్టమని, ఇక్కడే అవకాశం కల్పించాలని తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చేశారు. అప్పట్లో డీఈఓ శంషుద్దీన్, ఆర్డీఓ సహా పలువురు అధికారులు పాఠశాలను పరిశీలించి తల్లిదండ్రులతో చర్చించారు. బడిని యథాతథంగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.

### నాయకుల కృషితో అనుమతులు

ఈ సమస్యను స్థానిక టీడీపీ నాయకుడు బొబ్బిలి రాయుడు.. నియోజకవర్గ ఇంచార్జి జగన్మోహన్ రాజు, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వీరిద్దరి సహకారంతో ఈ ఏడాది తిరిగి ప్రాథమికోన్నత పాఠశాలగా మార్పు చేస్తూ ప్రభుత్వం నుంచి అనుమతులు సాధించారు.



ఈ నిర్ణయంతో సంతోషం వ్యక్తం చేసిన గ్రామస్తులు, మహిళలు కొద్దిరోజుల క్రితం బడి ఆవరణలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

### సమస్యల పరిష్కారానికి ఆదేశాలు

తాజాగా పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి దృష్టికి మహిళలు పలు సమస్యలను తీసుకొచ్చారు. బడికి వచ్చే దారి సక్రమంగా లేదని చెప్పగా, రోడ్డు వేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. బడి స్థాయి పెరిగినందున విద్యార్థుల సంఖ్యను కూడా పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీని ఆదేశించారు.

### అంగన్వాడీ కేంద్రంలో..

అనంతరం అక్కడే ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్సీ తనిఖీ చేశారు. కార్యకర్తను అడిగి పిల్లల సంఖ్య వివరాలను తెలుసుకున్నారు. అక్కడి మరుగుదొడ్లు సరిగా లేకపోవడంతో వెంటనే మరమ్మతులు చేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు, ఎస్వీ రమణ, తమ్మిశెట్టి అయ్యవారయ్య, శ్రీనివాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్త ల కోసం "జగన్ 2.0 సూపర్" యాప్ ఆవిష్కరణ



**పలమనేరు జూలై 18:**

పలమనేరు మాజీ శాసనసభ్యులు డా.ఎన్. వెంకటేగౌడ ఆదేశాల మేరకు వైయస్సార్సీపీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నందు "జగన్ 2.0 సూపర్" యాప్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...."జగన్ 2.0 సూపర్ అప్ లో పార్టీ ప్రతి కార్యక్రమం వివరాలు కార్యకర్తలకు సులభంగా అందుబాటులో ఉంటాయి. రానున్న రోజుల్లో ఎవరైనా కార్యకర్త ఇబ్బంది పడుతుంటే ఈ యాప్ ద్వారా పార్టీ తోడుగా నిలిచేలా డెవలప్ చేస్తాం. ఇప్పటికే ఉన్న డిజిటల్ డైరీ కూడా ఈ యాప్‌తో అనుసంధానమై ఉంటుంది" అని తెలిపారు.పార్టీని మరింత బలోపేతం చేయడానికి, కార్యకర్తలకు సమాచారాన్ని తక్షణమే అందించడానికి ఈ డిజిటల్ చర్య ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన సదస్సు



**పలమనేరు జూలై 18**

పట్టణ సమీపంలోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో అగ్ని ప్రమాదాల– వాటి నివారణ అనే అంశంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా చిత్తూరు,తిరుపతి జిల్లాల అగ్నిమాపక అధికారి డిస్టిక్ ఫోర్స్ ఆఫీసర్ పెద్దిరెడ్డి హాజరైనారు. ఇంజనీరింగ్ కళాశాలలోని మూడవ సంవత్సరపు విద్యార్థులు హాజరైన ఈ సమావేశంలో పెద్దిరెడ్డి మాట్లాడుతూ... అగ్ని ప్రమాదాలలోని రకాలు వాటిని నివారించడానికి అనుసరించవలసిన మార్గాల గురించి సంబంధిత పరికరాలను ఉపయోగించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండ్ డాక్టర్ ఎం రవీంద్రబాబు, చైర్మన్ ఎంఆర్ సునీల్, డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి కాంత్ రెడ్డి,ఈ సి ఈ హెచ్ ఓ డి లు డాక్టర్ రామ్మూర్తి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్ ను సద్వినియోగం చేసుకోవాలి

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం బ్యూరో, జులై 18:**

విజయనగరం, జులై 17 ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. శనివారం విజయనగరంలో మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాటు బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన పాల్గొన్నారు. ప్రజా దర్బార్ కు 32 మంది వినతులు అందాయి. గతవారం నిర్వహించిన ప్రజా దర్బార్లో వచ్చిన 32 వినతులుకు సంబంధించి సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిధులుగా పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పీవీవీ గోపాల రాజు, కొండపల్లి భాస్కర్ నాయుడు, చప్పా చంద్రశేఖర్, అవనాపు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో ఉత్త మ అవార్డును స్వీకరించిన కమిషనర్ బాలస్వామి..

**ఉత్త రాంధ్ర బ్యూరో విజయనగరం జూలై 18:**



ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో ఉత్తమ పనితీరును కనపరిచిన కమిషనర్ బాలస్వామికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవార్డును ప్రధానం చేశారు. ఈరోజు గుడివాడలో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఈమేరకు అవార్డును అందజేసి అభినందనలు తెలిపారు. ఇదే ఒరవడి తో విజయనగరం నగరపాలక సంస్థను ఆదర్శంగా తీర్చిదిద్దాలని స్ఫూర్తినిచ్చారు. 50 వేల నుండి 3 లక్షల జనాభా ఉన్న పురపాలక, నగరపాలక సంస్థ లలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలను శతశాతం అమలు చేసిన రీత్యా అవార్డు లభించిందని కమిషనర్ బాలస్వామి ఈ సందర్భంగా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, ప్రజలకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని అభిబాషించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, పట్టాభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొల్లా వీరయ్య చౌదరి పుట్టి న రోజు వేడుక

**గుంటూరు, జులై 18:**




సంగం డెయిరి మాజీ చైర్మన్, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొల్లా వీరయ్య చౌదరి 81వ పుట్టిన రోజు వేడుకలను శనివారం గుంటూరు జిల్లా కాకుమాను మండలం అప్పాపురంలో ఘనంగా నిర్వహించారు. సమీప మండలాల నుంచి వీరయ్య చౌదరి అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు విరివిగా తరలి వచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వీరయ్య చౌదరి ప్రసంగించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో అన్ని విషయాల్లో విజయవంతంగా ముందుకు సాగుతుందని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ఆపడం ఎవరి తరం కాదన్నారు. టీడీపీ మినహా మరో పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశాలే లేవన్నారు. తెలుగుదేశం ఆవిర్భావం నుంచి తాను పార్టీ అభివృద్ధికి అంకిత భావంతో పనిచేశానని, జీవితాంతం ఇదే పార్టీలో కొనసాగుతానని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ లకు వీరయ్య చౌదరి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ నక్కల అగస్టీన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి మొదటి నుంచి అండదండగా నిలిచి సహకరిస్తున్న వీరయ్య చౌదరి నిండు నూరేళ్లు జీవించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయాలని కోరారు. టీడీపీ కాకుమాను మండల అధ్యక్షుడు మామిళ్లపల్లి రాంగోపాల్ మాట్లాడుతూ వీరయ్య చౌదరికి ఎనభై ఏళ్లు దాటినా ఉత్సాహంతో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందించదగిన విషయమన్నారు. సీనియర్ జర్నలిస్ట్ టీడీ ప్రసాద్ ప్రసంగిస్తూ వీరయ్య చౌదరిరాష్ట్ర స్థాయిలో గుర్తింపు ఉన్న నాయకుడని ప్రశంసించారు. తాను పెదనందిపాడులో విలేకరిగా ఉన్న సమయంలో సంగం డెయిరి చైర్మన్ గా ఉన్న ఆయన తరచూ ప్రజోపయోగమైన విషయాలు చెపుతుండేవారన్నారు. ఆయన జీవితం ప్రజాసేవకే అంకితం చేశారని, అటువంటి సీనియర్ నాయకుడు మన ప్రాంతానికి చెందినవారు కావడం గర్వించదగిన విషయమని ప్రసాద్ పేర్కొన్నారు. మాజీ ఎంపీపీ శరత్ బాబు మాట్లాడుతో తమ గ్రామానికి చెందిన వీరయ్య చౌదరి తమకు మార్గదర్శకంగా నిలిచి ఇప్పటికీ తోడ్పాటు అందజేస్తున్నారని చెప్పారు. కాకుమాను గ్రామ టీడీపీ అధ్యక్షుడు నల్లమోతు పూర్ణచంద్రరావు మాట్లాడుతూ వీరయ్య చౌదరి కార్యదక్షుడైన నాయకుడని, ఆయన మాటకు పార్టీ నాయకులు, అధికారులు గౌరవించడం తనకు తెలుసునని వివరించారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్లు జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకుమాను మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొర్నెపాటి వీరశేఖర్, కొండపాటూరు గ్రామ టీడీపీ అధ్యక్షుడు తోట ఫణీంద్రనాథ్, రేటూరు సొసైటీ అధ్యక్షుడు ఆరె శ్రీనివాసరావు, కొండబలవారిపాలెం సర్పంచి రవి, నీటి సంఘాల అధ్యక్షుడు కొల్లా ఆదిశేషగిరిరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వీరయ్య చౌదరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికి భోజన ఏర్పాట్లు చేశారు.

# విజయవంతంగా ముగిసిన ఉచిత కంటి వైద్య శిబిరం

### 90 మందికి శుక్లం శస్త్రచికిత్సలు

**పలమనేరు జూలై 18**



పలమనేరు పట్టణంలో శంకర నేత్రాలయ, చెన్నై, మహతి ఫౌండేషన్, బైరెడ్డిపల్లె ఆధ్వర్యంలో, చిత్తూరు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలు, శుక్లం (కంటి పొర) శస్త్రచికిత్సల శిబిరం విజయవంతంగా ముగిసింది. శంకర నేత్రాలయ అత్యాధునిక మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ (ఎంఈఎస్‌యూ) ద్వారా పలమనేరు ప్రాంత ప్రజలకు వారి స్వస్థలంలోనే నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించారు.శిబిరం ముగిసే నాటికి మొత్తం 580 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 130 మందిని శుక్లం శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. అందులో 90 మందికి విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించగా, మరింత వైద్య చికిత్స అవసరమైన 139 మందిని చెన్నైలోని జేసీఓసీ కేంద్రానికి రిఫర్ చేశారు.శిబిరం చివరి రోజున 8 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించగా, ఒకరిని శస్త్రచికిత్సకు ఎంపిక చేసి, నలుగురిని జేసీఓసీకి రిఫర్ చేశారు. అదే రోజు 22 శుక్లం శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.శిబిరం విజయవంతానికి విశేషంగా కృషి చేసిన డాక్టర్ జి.వి.కె., డాక్టర్ మేఘా, ఎంఈఎస్‌యూ ప్రతినిధి జి. రంజిత్ కుమార్తో పాటు వైద్య బృందాన్ని మహతి ఫౌండేషన్ ప్రతినిధులు అభినందించారు. అలాగే శిబిరం నిర్వహణలో సహకరించిన స్థానిక ప్రజలు, స్వచ్ఛంద సేవకులు, మీడియా ప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని మహతి ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ శిబిరం ద్వారా వందలాది మంది కంటి సమస్యల నుంచి ఉపశమనం పొందడం విశేషమని పేర్కొన్నారు.

# పవన్ కళ్యాణ్ విద్యాభ్యాసం చేసిన బిల్డింగ్ సెల్లార్ కూల్చివేత.

### ఖండించిన వై. సి. పి. నేతలు.

**విశాఖపట్నం జులై 19:**





స్థానిక జగదాంబ థియేటర్ వెనుకనున్న ఎల్లమ్మ గుడి ఎదురుగా గల SBI బ్యాంక్ బిల్డింగ్ (పాత పార్టీ కార్యాలయం) నందు మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ భవనంలోని సెల్లార్‌ను జీవీఎంసీ అధికారులు కూల్చివేసిన ఘటనపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అదీప్ రాజ్ తో సహా జిల్లా పార్టీ అధ్యక్షుడు కెకె రాజు, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తదితర వైసీపీ నాయకులు ఘటనాస్థలాన్ని సందర్శించి అదీప్ రాజ్ కు సంఘీభావం తెలిపారు. ప్రభుత్వ చర్యలను కండించారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. 1999లో నిర్మించిన ఈ భవనంపై ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే జీవీఎంసీ అధికారులు వచ్చి సెల్లార్‌ను ధ్వంసం చేశారని ఆయన పేర్కొన్నారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షతో చేసిన చర్యేనని విమర్శించారు. ఈ భవనానికి ప్రత్యేక గుర్తింపు ఉందని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాభ్యాసం చేసిన ప్రదేశం ఇదేనని, అలాగే ప్రముఖ నటుడు ప్రభాస్ సహా పలువురు నటీనటులు ఇక్కడే నటనలో శిక్షణ పొందారని గుర్తు చేశారు. ప్రముఖ నటన గురువు సత్యానంద్ నిర్వహించిన యాక్టింగ్ స్కూల్ కూడా ఇదే భవనంలో కొనసాగిందని తెలిపారు."మాలాంటి రాజకీయ నాయకులకే ఇలాంటి పరిస్థితి ఎదురైతే, సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో అందరూ ఆలోచించాలి" అని అదీప్ రాజ్ అన్నారు.

## డీఎంహెచ్ఓ డాక్ట ర్ పితాని కోమలికి అభినందనలు తెలిపిన పీఎంపీలు

**రాజమహేంద్రవరం, జూలై 18:**

తూర్పు గోదావరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) గా నియమితులైన డాక్టర్ పితాని కోమలిని కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్) సభ్యులు శనివారం బొమ్మూరు కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ కోమలి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పీఎంపీలు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలలో విరివిగా పాల్గొనాలని సూచించారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల, కోవిడ్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తోరాటి ప్రభాకరరావు, జిల్లా అధ్యక్షుడు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పీ దేవానందం, రాజమండ్రి శాఖ అధ్యక్షుడు రహమాన్ ఖాన్, కార్యదర్శి మట్టా రమేష్, కోశాధికారి కోల లక్ష్మీనారాయణ, కేఎస్ఎస్ఎన్ రెడ్డి, సీహెచ్ఎన్ఎస్బీ కామరాజు తదితరులు పాల్గొన్నారు.




## ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు బ్రాంచీలో ఖాతాదారులకు అవగాహనా కార్యక్రమం



**రాజమహేంద్రవరం, జూలై 18:**

స్థానిక ఆనాల వెంకట అప్పారావు (ఏవీఏ) రోడ్డు లోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ లో కస్టమర్ అవుట్ రీచ్ ప్రోగ్రాం నిర్వహించిన. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు ఎం కృష్ణవేణి, మణికంఠ.. ఖాతాదారులతో మాట్లాడారు. తమ వద్దనున్న డిపాజిట్, లోన్ పథకాల గురించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా తమ వద్ద కొత్తగా వచ్చిన సీనియర్ సిటిజెన్ డిపాజిట్ స్కీం లో అత్యధిక వడ్డీ 7.8 శాతం ఇస్తున్నట్టు తెలిపారు. ఆ స్కీమ్ లో చేరి ఇన్వెస్ట్ చేయడం ద్వారా లాభాలు పొందవచ్చునని సూచించారు. తమ బ్యాంకులో ఖాతాదారులకు సోలార్ లోన్స్, విద్యా రుణాలు, వెహికల్ లోన్స్, హోసింగ్ లోన్స్, ఇంటి తనఖా రుణాలను తక్కువ వడ్డీకి ఇస్తున్నామని వివరించారు. ఖాతాదా రులకు అవసరమైన రుణాలు, పథకాలు తమ బ్యాంకులో ఉన్నాయని మరిన్ని వివరాలకు తమ బ్యాంకు బ్రాంచిని సందర్శించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఇస్మాయిల్ బేగ్, జీ మధుసూదన్, ఎంవీ సుబ్రహ్మణ్యం, ఎంఎన్ శాస్త్రి, ఈ గంగాభవాని, పీ శ్రీదేవి, జీ సుభద్ర, సీహెచ్ చంద్రలేఖ, ఎం జగన్నాథరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫిఫా ప్రపంచకప్ ఘన విజయంపై ట్రంప్, ఇన్ఫాంటినో ప్రశంసలు



**న్యూయార్క్, జూలై 18 (సమయం న్యూస్):** ఫిఫా ప్రపంచకప్--2026 టోర్నమెంట్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఫిఫా అధ్యక్షుడు గియాని ఇన్ఫాంటినో ప్రశంసలతో ముంచెత్తారు. న్యూయార్క్‌లోని ట్రంప్ టవర్‌లో నిర్వహించిన అధికారిక ఫిఫా కార్యక్రమంలో పాల్గొన్న ఇద్దరూ ఈ మెగా టోర్నీ ప్రపంచ క్రీడా చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించిందని పేర్కొన్నారు. ట్రంప్ మాట్లాడుతూ, ప్రపంచకప్ అభిమానులకు ఎన్నో మరపురాని క్షణాలను అందించిందన్నారు. టోర్నీలో అమెరికా ఆటగాడు ఫోలారిన్ బలోగన్‌పై విధించిన రెడ్‌కార్డు నిషేధాన్ని ఫిఫా నిబంధనల ప్రకారం రద్దు చేయడంతో అతడు బెల్జియంతో జరిగిన రౌండ్ ఆఫ్--16 మ్యాచ్‌లో ఆడే అవకాశం లభించిందని గుర్తు చేశారు. అయితే ఆ మ్యాచ్‌లో అమెరికా పరాజయం పాలైన విషయాన్ని కూడా ప్రస్తావించారు. భవిష్యత్తులో ప్రపంచకప్‌ను మెక్సికో, కెనడా భాగస్వామ్యం లేకుండా అమెరికా ఒక్కటే నిర్వహించినా, లేదా చైనాతో కలిసి సంయుక్తంగా ఆతిథ్యం ఇచ్చినా ఆసక్తికరంగా ఉంటుందని ట్రంప్ సరదాగా వ్యాఖ్యానించారు. ఫిఫా అధ్యక్షుడు గియాని ఇన్ఫాంటినో మాట్లాడుతూ, ప్రపంచకప్ కేవలం ఫుట్‌బాల్ టోర్నీ మాత్రమే కాదని, ప్రపంచాన్ని ఒక్కతాటిపైకి తీసుకొచ్చే గొప్ప సామాజిక, సాంస్కృతిక వేడుకగా నిలిచిందన్నారు. సుమారు 70 లక్షల మంది ప్రత్యక్షంగా స్టేడియాల్లో మ్యాచ్‌లు వీక్షించగా, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది టెలివిజన్, డిజిటల్ వేదికల ద్వారా ఈ టోర్నీని ఆస్వాదించారని తెలిపారు. ఇదిలా ఉండగా, ప్రపంచకప్ ఫైనల్‌కు డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా, యూరోపియన్ ఛాంపియన్ స్పెయిన్ జట్లు అర్హత సాధించాయి. సెమీఫైనల్లో స్పెయిన్ 2-0 తేడాతో ఫ్రాన్స్‌ను ఓడించగా, అర్జెంటీనా 2-1తో ఇంగ్లండ్‌పై విజయం సాధించింది. ఫైనల్లో అర్జెంటీనా దిగ్గజం లియోనెల్ మెస్సీ, స్పెయిన్ యువ సంచలనం లామిన్ యమాల్ మధ్య పోరు అభిమానుల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. గోల్డెన్ బూట్ రేసులో ప్రస్తుతం మెస్సీ అగ్రస్థానంలో కొనసాగుతుండటంతో ఈ ఫైనల్‌పై




# ఫిఫా ఫైనల్ టికెట్‌కు రూ.27 లక్షలు!

**న్యూయార్క్, జూలై 18 (సమయం న్యూస్):** ఫిఫా ప్రపంచకప్-2026 తుది దశకు చేరుకుంది. ఆదివారం న్యూయార్క్‌లోని మెట్‌లైఫ్ స్టేడియంలో అర్జెంటీనా, స్పెయిన్ జట్లు ప్రతిష్ఠాత్మక ఫైనల్‌లో తలపడనున్నాయి. ఈ హోరాహోరీ పోరును ప్రత్యక్షంగా వీక్షించేందుకు ప్రపంచవ్యాప్తంగా ఫుట్‌బాల్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇదే సమయంలో ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్ ధర మరో సంచలనంగా మారింది. అత్యున్నత హాస్పిటాలిటీ టికెట్ ధర ఏకంగా రూ.27 లక్షలకు చేరుకుని ఫిఫా ప్రపంచకప్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన టికెట్‌గా నిలిచింది. ఓ అంతర్జాతీయ క్రీడా మీడియా నివేదిక ప్రకారం, అత్యున్నత శ్రేణి హాస్పిటాలిటీ ప్యాకేజీ ధర సుమారు రూ.27 లక్షలు. ఈ ప్యాకేజీలో మ్యాచ్‌ను వీక్షించే అవకాశం మాత్రమే కాకుండా విలాసవంతమైన లాంజ్‌లు, ప్రత్యేక అతిథి సేవలు, అత్యున్నత స్థాయి విందు, కార్పొరేట్ అతిథులకు ప్రత్యేక సౌకర్యాలు కూడా అందుబాటులో ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వీఐపీలు, వ్యాపారవేత్తలను దృష్టిలో ఉంచుకుని ఫిఫా ఈ ప్రత్యేక ప్యాకేజీలను రూపొందించింది. అయితే ఈ భారీ ధరలు కేవలం హాస్పిటాలిటీ ప్యాకేజీలకే పరిమితమని నిర్వాహకులు స్పష్టం చేశారు. సాధారణ అభిమానుల కోసం అందుబాటులో ఉన్న టికెట్ల ధరలు వీటితో పోలిస్తే చాలా తక్కువగా ఉన్నప్పటికీ, కనిష్ఠ టికెట్ ధర కూడా 6,943 డాలర్లు (సుమారు రూ.6 లక్షలు)గా ఉండటం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటివరకు అమెరికాలో అత్యంత ఖరీదైన క్రీడా ఈవెంట్‌గా 2024 సూపర్‌బౌల్ నిలిచింది. ఆ మ్యాచ్‌కు సగటు టికెట్ ధర సుమారు రూ.9.6 లక్షలుగా నమోదైంది. అయితే ఇప్పుడు ఫిఫా ప్రపంచకప్ ఫైనల్ హాస్పిటాలిటీ టికెట్ ధర ఆ రికార్డును దాదాపు మూడు రెట్లు అధిగమించి కొత్త చరిత్ర సృష్టించింది. ఈ భారీ ధరలపై క్రీడాభిమానుల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. అంతర్జాతీయ క్రీడా ఈవెంట్ల టికెట్లు సామాన్యులకు అందని స్థాయికి చేరుతున్నాయని, దీంతో నిజమైన అభిమానులు స్టేడియాలకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతోందని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కార్పొరేట్ ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచ క్రీడా ఈవెంట్ల అందుబాటు అంశంపై మరోసారి చర్చ మొదలైంది.

# మెస్సీపై షకీరా ప్రశంసల జల్లు

**న్యూయార్క్, జూలై 18 (సమయం న్యూస్):** ప్రపంచ ఫుట్‌బాల్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫిఫా ప్రపంచకప్--2026 ఫైనల్‌కు ముందు అర్జెంటీనా స్టార్ లియోనెల్ మెస్సీపై అంతర్జాతీయ పాప్ గాయని షకీరా ప్రశంసల వర్షం కురిపించారు. స్పెయిన్‌తో ఆదివారం జరిగే టైటిల్ పోరుకు ముందు మెస్సీకి ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. మెస్సీ అసాధారణ ప్రతిభ కలిగిన ఆటగాడని, అతని క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని షకీరా పేర్కొన్నారు. వయసు లేదా విమర్శలు ఏ వ్యక్తి సామర్థ్యాన్ని నిర్ణయించలేవని, తన ఆటతో మెస్సీ మరోసారి నిరూపిస్తున్నాడని ఆమె వ్యాఖ్యానించారు. మెస్సీ విజయాల వెనుక అతని భార్య ఆంటోనెలా కీలక పాత్ర పోషిస్తున్నారని కూడా షకీరా తన పోస్టులో ప్రస్తావించారు. కుటుంబ సభ్యుల అండ, ముఖ్యంగా జీవిత భాగస్వామి ప్రోత్సాహం వల్లే మెస్సీ మైదానంలో మరింత ఆత్మవిశ్వాసంతో రాణిస్తున్నాడని ఆమె అభిప్రాయపడ్డారు. షకీరా చేసిన ఈ పోస్టు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఆమె వ్యాఖ్యలను





ప్రశంసిస్తూ విస్తృతంగా పంచుకుంటున్నారు.

ఈ పోస్టుపై మెస్సీ భార్య ఆంటోనెలా కూడా స్పందించారు. షకీరాకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆమె తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఆ పోస్టును రీషేర్ చేశారు. దీంతో ఇద్దరు ప్రపంచ ప్రఖ్యాత సెలబ్రిటీల పోస్టులు సామాజిక మాధ్యమాల్లో విస్తృత చర్చకు దారితీశాయి. మెస్సీ, ఆంటోనెలా చిన్ననాటి స్నేహితులు. చాలా సంవత్సరాల ప్రేమ అనంతరం 2017లో వివాహం చేసుకున్న ఈ దంపతులకు ముగ్గురు కుమారులు ఉన్నారు. ఫైనల్ మ్యాచ్‌కు ముందు షకీరా చేసిన ప్రశంసలు, ఆంటోనెలా స్పందనతో అర్జెంటీనా అభిమానుల్లో మరింత ఉత్సాహం నెలకొంది. ప్రస్తుతం ప్రపంచ దృష్టి అంతా అర్జెంటీనా--స్పెయిన్ మధ్య జరగనున్న ప్రతిష్ఠాత్మక ఫైనల్‌పైనే నిలిచింది.

# జపాన్ ఓపెన్ ఫైనల్లోకి దూసుకెళ్లిన పీవీ సింధు

**టోక్యో, జూలై 18 (సమయం న్యూస్):** భారత స్టార్ షట్లర్, రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు సుదీర్ఘ విరామం తర్వాత మరోసారి అద్భుత ప్రదర్శనతో మెరిసింది. జపాన్ ఓపెన్ సూపర్ సిరీస్ మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో చైనా స్టార్, టోక్యో ఒలింపిక్స్ ఛాంపియన్ చెన్ యుఫీపై విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది. గత రెండేళ్లలో సింధు ఒక ప్రధాన అంతర్జాతీయ టోర్నీలో ఫైనల్‌కు చేరడం ఇదే తొలిసారి. ప్రపంచ 12వ ర్యాంకర్ సింధు, నాలుగో ర్యాంకర్ చెన్ యుఫీ మధ్య జరిగిన సెమీఫైనల్ పోరు హోరాహోరీగా సాగింది. తొలి గేమ్‌లో ఇద్దరూ సమానంగా పోటీపడగా, సింధు 21-19తో ఆధిక్యం సాధించింది. రెండో గేమ్‌లో కూడా అదే జోరును కొనసాగించిన ఆమె 15-10తో ముందంజలో నిలిచింది. ఈ సమయంలో చెన్ యుఫీ హ్యామ్‌స్ట్రింగ్ గాయానికి గురైంది. వైద్యుల చికిత్స అనంతరం కూడా ఆట కొనసాగించలేక మ్యాచ్ మధ్యలోనే రిటైర్డ్ హర్ట్‌గా వైదొలిగింది. దీంతో సింధు విజేతగా నిలిచి ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. ఈ మ్యాచ్‌లో సింధు తన పాత దూకుడును ప్రదర్శించింది. శక్తివంతమైన స్మాష్‌లు, కచ్చితమైన షాట్లతో ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచింది. తొలి గేమ్‌లో 18-18తో స్కోరు సమంగా ఉన్న సమయంలో జరిగిన 51 షాట్ల సుదీర్ఘ ర్యాలీని సింధు గెలుచుకోవడం మ్యాచ్‌కు హైలైట్‌గా నిలిచింది. మ్యాచ్ అనంతరం సింధు మాట్లాడుతూ, స్కోరు గురించి ఆలోచించకుండా ప్రతి పాయింట్‌పైనే దృష్టి పెట్టాలని తన కోచ్ సూచించారని తెలిపింది. ఆ సలహా తన ఆటతీరును మార్చిందని, ప్రశాంతంగా ఆడేందుకు ఎంతో ఉపయోగపడిందని పేర్కొంది. 2024లో సయ్యద్ మోదీ ఇంటర్నేషనల్ టోర్నీ టైటిల్ గెలిచిన తర్వాత సింధు మళ్లీ ఫైనల్‌కు చేరడం ఇదే మొదటిసారి. అలాగే గత నాలుగు మ్యాచ్‌ల్లో చెన్ యుఫీ చేతిలో ఎదురైన పరాజయాలకు కూడా ఈ విజయంతో తెరపడింది. ఆదివారం జరిగే ఫైనల్లో జపాన్‌కు చెందిన అకానె యమగూచి లేదా ఇండోనేషియాకు చెందిన పుత్రి కుసుమ వర్ధానితో సింధు టైటిల్ కోసం తలపడనుంది. మరోసారి అంతర్జాతీయ టైటిల్‌ను సొంతం చేసుకోవాలని భారత అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు.







# రోహిత్ రిటైర్మెంట్‌పై బీసీసీఐ స్పష్టత

**లండన్, జూలై 18 (సమయం న్యూస్):** భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నారనే ప్రచారంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) స్పష్టత ఇచ్చింది. ఇంగ్లండ్‌తో ఆదివారం లార్డ్స్‌లో జరిగే వన్డే మ్యాచ్ రోహిత్ శర్మ కెరీర్‌లో చివరి అంతర్జాతీయ మ్యాచ్ కాదని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. ఈ విషయంలో వస్తున్న వార్తలకు ఎలాంటి ఆధారం లేదని ఆయన పేర్కొన్నారు. రోహిత్ శర్మ భారత వన్డే జట్టులో కీలక సభ్యుడని, దేశానికి ఆయన మరికొంత కాలం సేవలు అందిస్తారని సైకియా వెల్లడించారు. లార్డ్స్ వన్డే తర్వాత రోహిత్ రిటైర్మెంట్‌పై ఎలాంటి చర్చలు జరగలేదని, మీడియాలో వస్తున్న కథనాలు కేవలం ఊహాగానాలేనని ఆయన స్పష్టం చేశారు. చాంపియన్స్ ట్రోఫీ విజయం తర్వాత రోహిత్ శర్మ 14 వన్డే ఇన్నింగ్స్‌ల్లో 589 పరుగులు సాధించాడు. ఈ కాలంలో ఆయన 45.3 సగటుతో, 92.03 స్ట్రైక్‌రేట్‌తో ఒక శతకం, నాలుగు అర్ధశతకాలు నమోదు చేశాడు. గణాంకాల పరంగా ఆయన ప్రదర్శన కెరీర్ సగటుకు దగ్గరగానే ఉన్నప్పటికీ, గతంలో కనిపించిన దూకుడు మాత్రం తగ్గిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 2023 వన్డే ప్రపంచకప్‌లో 54.27 సగటు, 125.94 స్ట్రైక్‌రేట్‌తో ఆడిన రోహిత్ భారత్‌ను ఫైనల్‌కు చేర్చడంలో కీలక పాత్ర పోషించాడు. అయితే ఇటీవలి మ్యాచ్‌ల్లో ఆ స్థాయి దూకుడు కనిపించడం లేదని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రతి ఇన్నింగ్స్‌లో ఒత్తిడిని ఎదుర్కొంటూ ఆడుతున్నట్లు ఆయన ఆటతీరు సూచిస్తోందని పేర్కొంటున్నారు. మరోవైపు భారత జట్టులో ఓపెనర్ స్థానానికి పోటీ మరింత పెరుగుతోంది. యువ ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్ వరుసగా నిలకడైన ప్రదర్శన చేస్తుండటంతో జట్టులో స్థానం కోసం పోటీ తీవ్రంగా మారింది. జైస్వాల్ ఇటీవల మూడు వన్డేల్లో రెండు శతకాలు నమోదు చేయగా, రుతురాజ్ కూడా దక్షిణాఫ్రికాపై శతకం సాధించి తన సామర్థ్యాన్ని నిరూపించాడు. అయినప్పటికీ, రోహిత్ శర్మపై జట్టు యాజమాన్యానికి పూర్తి విశ్వాసం ఉందని బీసీసీఐ తాజా ప్రకటనతో మరోసారి స్పష్టమైంది.



# రష్మిక అంకితభావానికి బృందా మాస్టర్ ప్రశంసలు

**హైదరాబాద్, జులై 18 (సమయం న్యూస్):** స్టార్ కథానాయిక రష్మిక మందన్న అంకితభావం, క్రమశిక్షణే ఆమె విజయానికి ప్రధాన కారణమని ప్రముఖ నృత్య దర్శకురాలు బృందా మాస్టర్ ప్రశంసించారు. ప్రస్తుతం దర్శకుడు రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్న 'మైసా' చిత్రంలోని ఓ పాటకు నృత్య దర్శకత్వం వహిస్తున్న ఆమె, రష్మిక పనితీరును కొనియాడుతూ సామాజిక మాధ్యమాల్లో భావోద్వేగపూరిత సందేశాన్ని పంచుకున్నారు.

రిహార్సల్స్ నుంచి చిత్రీకరణ వరకు రష్మిక చూపిన కష్టపడే తత్వం తనను ఎంతగానో ఆకట్టుకుందని బృందా మాస్టర్ తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా సినీ పరిశ్రమలో ఉన్నప్పటికీ ఇంత క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసే కథానాయికలు చాలా అరుదుగా కనిపిస్తారని పేర్కొన్నారు. తాను సూచించిన ప్రతి మార్పును చిరునవ్వుతో స్వీకరించి వెంటనే అమలు చేయడం రష్మిక ప్రత్యేకత అని ఆమె ప్రశంసించారు. శారీరకంగా నొప్పితో ఉన్న సందర్భాల్లో కూడా రష్మిక తన దృష్టిని పనిపై నుంచి మరల్చలేదని బృందా మాస్టర్ వెల్లడించారు. సినిమా కోసం ఆమె చేసిన శ్రమ తెరపై ప్రతి ప్రేక్షకుడికి స్పష్టంగా కనిపిస్తుందని, ఈ పాత్ర కోసం రష్మిక ఎంతో కష్టపడిందని పేర్కొన్నారు. ఆమె అంకితభావం యువ నటీనటులకు ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. 'మైసా' చిత్రంలో రష్మిక గోండ్ గిరిజన యువతి పాత్రలో కనిపించనున్నారు. భావోద్వేగాలతో పాటు శారీరకంగా కూడా సవాల్ విసిరే పాత్రగా దీనిని రూపొందిస్తున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ చిత్రంలో ఈశ్వరి రావు, గురు సోమసుందరం, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తుండగా, అంతర్జాతీయ యాక్షన్ నిపుణుడు ఆండీ లాంగ్ పోరాట సన్నివేశాలను రూపొందిస్తున్నారు.





# రూ.100 కోట్ల క్లబ్‌లోకి 'ధమాల్--4'

**ముంబై, జూలై 18 (సమయం న్యూస్):**బాలీవుడ్ స్టార్ హీరో అజయ్ దేవగణ్ ప్రధాన పాత్రలో నటించిన హాస్య వినోద చిత్రం 'ధమాల్-4' బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకుపోతోంది. విమర్శకుల నుంచి మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ, ప్రేక్షకుల ఆదరణతో ఈ చిత్రం వసూళ్ల పరంగా సత్తా చాటుతోంది. రెండో వారంలోనూ అదే జోరును కొనసాగిస్తూ దేశీయంగా రూ.100 కోట్ల నికర వసూళ్ల మైలురాయిని అధిగమించింది. రెండో శుక్రవారం కూడా ఈ చిత్రం ఆశాజనక వసూళ్లు నమోదు చేయడం సినీ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. సాధారణంగా రెండో వారానికి సినిమాల వసూళ్లు తగ్గుముఖం పట్టే పరిస్థితి కనిపిస్తుంటే, 'ధమాల్-4' మాత్రం స్థిరమైన ప్రదర్శనతో ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తోంది. వారాంతంలో వసూళ్లు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇటీవలి కాలంలో విడుదలైన పలువురు బాలీవుడ్ అగ్ర హీరోల చిత్రాలు ప్రారంభ రోజుల్లోనే జోరు చూపి, ఆ తర్వాత వేగంగా తగ్గిపోయాయి. అయితే 'ధమాల్-4' మాత్రం అలాంటి పరిస్థితిని ఎదుర్కోకుండా నిలకడగా ప్రదర్శితమవుతోంది. సమీప రోజుల్లో పెద్ద చిత్రాల విడుదల లేకపోవడం కూడా ఈ సినిమాకు కలిసి వస్తోందని ట్రేడ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ముఖ్యంగా తదుపరి భారీ చిత్రం విడుదలయ్యే వరకు ఈ సినిమాకు బాక్సాఫీస్ వద్ద అనుకూల పరిస్థితులు కొనసాగనున్నాయని భావిస్తున్నారు.

# గర్భంతోనే యాక్షన్ సన్నివేశాల్లో దీపిక

**ముంబై, జూలై 18 (సమయం న్యూస్):**గర్భవతిగా ఉన్నప్పటికీ యాక్షన్ సన్నివేశాల్లో నటించి బాలీవుడ్ కథానాయిక దీపిక పదుకోన్ అరుదైన ఘనత సాధించినట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. భారతీయ చలనచిత్ర చరిత్రలో గర్భధారణ సమయంలో షూటింగ్‌లలో పాల్గొన్న నటీమణులు చాలామందే ఉన్నప్పటికీ, గర్భంతోనే కఠినమైన యాక్షన్ సన్నివేశాల్లో నటించడం మాత్రం అత్యంత అరుదైన విషయంగా భావిస్తున్నారు. ప్రస్తుతం అల్లు అర్జున్ కథానాయకుడిగా, దర్శకుడు అట్లీ రూపొందిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'రాకా'లో దీపిక కథానాయికగా నటిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన కీలక యాక్షన్ ఘట్టాలను దర్శకుడు అట్లీ చిత్రీకరించినట్లు సమాచారం. రెండో సంతానానికి జన్మనివ్వబోతున్న దీపిక, గర్భంతోనే ఈ సన్నివేశాల్లో పాల్గొనడం సినీ పరిశ్రమలో ఆసక్తికరంగా మారింది. భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, ప్రత్యేక జాగ్రత్తల నడుమ ఈ చిత్రీకరణ నిర్వహించినట్లు తెలుస్తోంది. వృత్తిపట్ల ఆమె చూపిన అంకితభావాన్ని చిత్రబృందం ప్రశంసించినట్లు సినీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇక ఈ సినిమా కోసం సాధారణంగా తాను పాటించే ఎనిమిది గంటల పని విధానాన్ని కూడా దీపిక పక్కన పెట్టినట్లు సమాచారం. మాతృత్వ విరామానికి వెళ్లే ముందు 'రాకా'లో తనకు సంబంధించిన చిత్రీకరణను పూర్తిచేయాలని ఆమె నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. షూటింగ్‌లో పాల్గొంటూనే తన తొలి కుమార్తె దువా సంరక్షణ బాధ్యతలను కూడా సమర్థంగా నిర్వర్తిస్తూ నటిగా, తల్లిగా రెండు పాత్రలను సమానంగా నిర్వహిస్తున్నారని చిత్రబృందం తెలిపినట్లు సమాచారం. కుటుంబ బాధ్యతలు, వృత్తిపరమైన కర్తవ్యాల మధ్య సమతుల్యత పాటిస్తున్న దీపిక తీరు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో ప్రశంసలు అందుకుంటోంది. జీవితంలోని ప్రతి బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తూ ముందుకు సాగుతున్న ఆమె అంకితభావం ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తోందని అభిమానులు అభిప్రాయపడు తున్నారు. 'రాకా' చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా, ఇందులో దీపిక పాత్ర కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.



# జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రకటన

## ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా 'కమిటీ కుర్రోళ్లు' ఎంపిక

## విజువల్ వండర్ 'కల్కి 2898 ఏడీ'కి రెండు కేటగిరీల్లో అవార్డులు

**న్యూఢిల్లీ, జూలై 18:** 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో తెలుగు చిత్రాలు అదరగొట్టాయి. 2024 సంవత్సరానికి గానూ వివిధ కేటగిరీల్లో పలు తెలుగు చిత్రాలకు అవార్డులు దక్కాయి. ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా 'కమిటీ కుర్రోళ్ళు' ఎంపికైంది. అంతేకాదు, ఉత్తమ మేకప్ విభాగంలోనూ అవార్డు వరించింది. కొత్త నటులతో దర్శకుడు యదువంశీ రూపొందించి ఈ చిత్రానికి మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాతగా వ్యవహరించడం విశేషం. బాక్సాఫీస్‌తో పాటు ఓటీటీలోనూ అదరగొట్టిన ఈ మూవీ ఇప్పుడు ఏకంగా రెండు జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో జాతీయ సమైక్యత, మతసామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతికి ఉద్దేశించిన చిత్రంగా వివిధ విభాగాల్లో మెరిసింది. ఇక నాగ్ అశ్విన్ విజువల్ వండర్ 'కల్కి 2898 ఏడీ'కి రెండు కేటగిరీల్లో అవార్డులను దక్కించుకుంది. అద్భుతమైన సెట్స్, విజువల్స్‌తో అలరించినందుకు ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ అవార్డుతో పాటు, ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా జాతీయ అవార్డును సొంతం చేసుకుంది. 'ఎంత గొప్పగా ఆడావు అన్నది ముఖ్యం కాదు.. ఎప్పుడు ఆపావన్నదే ముఖ్యం, 'ఒక్క రోజులో ఒక అరగంట నాకు నచ్చినట్టు గడవలేదు. దానికి జీవితాంతం ఏడుస్తూ కూర్చోలేను కదా' వంటి సంభాషణలతో అలరించిన చిత్రం 'లక్కీ భాస్కర్'. ఇలాంటి అద్భుతమైన సంభాషణలను రాసి జీవిత సత్యాలెన్నో చెప్పిన




దర్శకుడు వెంకీ అట్లూరి ఉత్తమ రచయితగా జాతీయ అవార్డు దక్కింది. మాస్‌నే కాదు, బాక్సాఫీస్‌ను ఓ ఊపు ఊపేసిన చిత్రం 'పుష్ప2'. ఇప్పుడు ఏకంగా రెండు జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. ఈ మూవీని ఆద్యంతం అలరించేలా తీర్చిదిద్దిన దర్శకుడు సుకుమార్ ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయిత కేటగిరిలో అవార్డుకు ఎంపిక కాగా, ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్‌గా దీపాలి నూర్, సీతల్ శర్మలకు అవార్డు దక్కింది. చిన్న చిత్రం కాదు.. ప్రతి ఒక్కరి మనసుల్ని హత్తుకునేంత పెద్ద చిత్రమనించింది '35- చిన్న కథ కాదు'. ఇప్పుడు జాతీయ అవార్డుల్లో ఉత్తమ బాలల చిత్రంతో పాటు, ఉత్తమ బాల నటుడిగా అరుణ్‌దేవ్ పోతుల అవార్డుకు ఎంపికయ్యారు.




Printed, Published by **Mohammed Murthuza.** Printed at NUTAN OFFSET PRINTERS, R.S.NO. 434, PLOT NO 16,17, AUTO NAGAR, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520007. Ediotr: **MOHAMMED MURTHUZA,** PRGI No:APTEL/26/A3949, www.samayam.net Mobile No. **7036644111, 9490140565**